

గురువారం 22-1-2026 | పేజీలు: 16




సర్వేంద్రియానాం

# నయనం ప్రధానం



- మంచి కంటి చూపు, ప్రమాదాల నివారణకు దోహద పడుతుంది
- రోడ్డుపై బాధ్యతగా వెళ్లండి
- క్షేమంగా ఇంటికి తిరిగి రండి
- 300 మంది ఆటో, టాక్సీ, లారీ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు
- నిష్ణాతులైన రిమ్స్ వైద్యులచే కంటి పరీక్షల నిర్వహణ
- డ్రైవర్లకు కంటి అద్దాలను ఉచి తంగా అందజేస్తానని హామీ
- "అరైవ్ అలైవ్" లో భాగంగా డి ఫెన్సివ్ డ్రైవింగ్ తో ప్రమాదా లను అరికట్టవచ్చు
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

2 లో

# పేదల సొంతింటి కల నెరవేరుస్తాం

**ఆదివాసీ బిడ్డలకు నాణ్యమైన విద్యే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం**



8 లో

పేదల సొంతింటి కలను సాకా రం చేయడం, ఆదివాసీలకు స మగ్రాభివృద్ధి కల్పించడంతో పాటు వారి పిల్లలకు నాణ్యమై న, అంతర్జాతీయ ప్రమాణాల విద్య అందించడమే రాష్ట్ర ప్ర భుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్ర ణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, ప్రజల అవసరాలను కేంద్రంగా చేసుకొ ని ప్రభుత్వం కట్టుబడి పని చే స్తోందన్నారు.బుధవారం ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అ డ్లూరి లక్ష్మణ్ కుమార్, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ తేజ వత్‌లతో కలిసి ఉట్నూర్ మం డలంలోని కుమ్మరి తండా, దం తన్?పల్లి, పులిమడుగు ప్రాంతా ల్లో ఉప ముఖ్యమంత్రి విస్తృ తంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారం భించారు.



ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 21, (ప్రజా జ్యోతి)

# ఇదేంటి సార్లు.. మురుగునీరుని పెంచుతున్నారు

**బంబారాలో మురుగు డ్రైనేజీ కాలువలు పరిశుభ్రతలో వెనకంజ**



16లో

# సర్వేంద్రియానాం నయనం ప్రధానం



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 21, (ప్రజా జ్యోతి):** జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదా లను అరికట్టేందుకు రోడ్డు భద్ర తా మాసోత్సవాల సందర్భం గా బుదవారం ఉదయం స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ లో జి ల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఆ టో టాక్సీ లారీ డ్రైవర్లకు ఉచి తంగా కంటి పరీక్షలను నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ముఖ్యఅతిథిగా పా ల్గొని రిబ్బన్ కట్ చేసి కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లా డుతూ డిఫెన్సివ్ డ్రైవింగ్ తో రోడ్డు ప్రమాదాలను నివారిం?చ వచ్చుని, ప్రతి ఒక్కరూ వాహన నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల లో ప్రాణనష్టాన్ని తగ్గించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆటో యజమాని "అభయ మై టాక్సీ ఇస్ సేఫ్" అనే కార్యక్రమంలో పాలు పంచుకోవాలని, దీని ద్వారా లక్ష రూపాయల ప్రమాద బీ మా కల్పిస్తుందని తెలిపారు. ముఖ్యంగా ఆటోలలో టాక్సీ లలో అసాంఘిక కార్యకలాపా లు జరగకుండా, నిషేధిత పదా ర్థాలను, వస్తువులను, వాటిని రవాణా చేయకుండా ఉండాల ని తెలిపారు. ఎలాంటి అను మానాస్పద సమాచారం ఉన్న వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం చేర వేయాలని తెలిపారు. ఈ ఉచి త కంటి పరీక్ష లో ఆదిలాబాద్ పట్టణానికి చెందిన 300 మం ది ఆటో, టాక్సీ, లారీ డ్రైవర్లు పాల్గొన్నట్లు తెలిపారు. వీరంద రికీ ఆదిలాబాద్ రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి లో నిష్ణా తులైన వైద్యులు డాక్టర్ సుమ న్, ప్రశాంతి చే వైద్య పరీక్షలను నిర్వహించినట్లు, జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా పరీక్షలను పరిశీ లించి, నిరుపేద డ్రైవర్లకు ఉచి తంగా కంటి అద్దాలను ఇవ్వ నున్నట్లు హామీ ఇచ్చారు. మూ డు నెలలకు ఒకసారి కంటి ప రీక్షలను చేస్తూ ఉండాలని, ఖా ళీ కడుపుతో వాహనాలను న డపవద్దని సూచించారు. ప్రతి రోజు వ్యాయామం చేస్తున్న ప్పుడు, ఆరోగ్యం సక్రమంగా ఉంటుందని తెలిపారు. డ్రైవ ర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని, డ్రంక్ డ్రైవ్ చేసిన వాహనాలను సీజ్ చేయబడతాయని తెలియజే శారు. అదేవిధంగా పరిమితికి మించి ప్రయాణికులతో నడు పుతున్న వాహనాలపై, ఆటోల పై చట్ట ప్రకారం చర్యలు తీసు కోబడతాయన్నారు. ఆటోలు, వాహనాల ద్వారా నేరాలు జర గకుండా జాగ్రత్తలు పాటిం చా లని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, బి ప్రణయ్ కుమార్, రిమ్స్ వైద్యులు ప్రశాంతి, సుమన్, పోలీస్ అసోసియేషన్ అధ్య క్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, పోలీసు డాక్టర్ శాంతరాజ్, సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

# నిర్మల్ పోలీస్ టైగర్స్ ట్రోఫీ క్రికెట్





- విజేతలుగా ఏఆర్ హెడ్ క్వార్టర్స్ జట్టు
- కుటుంబ సభ్యుల సమక్షంలో ఉత్సాహంగా ముగిసిన క్రికెట్ టోర్నమెంట్
- పని ఒత్తిడిని తగ్గించి, ఉత్సాహం పెంచే లక్ష్యంతో పోలీస్ సిబ్బందికి క్రీడా పోటీలు
- జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

**నిర్మల్, జనవరి 21 (ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో పోలీస్ సిబ్బందిలో పని ఒత్తిడిని తగ్గించి, శారీరక--మానసిక ఉత్సాహాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో నిర్వహించిన నిర్మల్ పోలీస్ టైగర్స్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్, పోలీసు అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల సమక్షంలో రెండు రోజుల పాటు ఆహ్లాదకరంగా సాగింది. జిల్లా పోలీస్ కార్యాలయం సమీపంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్?ను జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల అట్టహాసంగా ప్రారంభించారు. ఈ టోర్నమెంట్?లో నిర్మల్ సబ్ డివిజన్, భైంసా సబ్ డివిజన్ మరియు ఏఆర్ హెడ్ క్వార్టర్స్ జట్లు పాల్గొని హోరాహోరీగా పోటీ పడ్డాయి. ఫైనల్ మ్యాచ్?లో భైంసా సబ్ డివిజన్, ఏఆర్ హెడ్ క్వార్టర్స్ జట్ల మధ్య జరిగిన ఉత్కంఠభరితమైన పోరులో ఏఆర్ హెడ్ క్వార్టర్స్ జట్టు విజయం సాధించి టైటిల్?ను కైవసం చేసుకుంది. విజేతలైన ఏఆర్ హెడ్ క్వార్టర్స్ జట్టుకు జిల్లా ఎస్పీ నిర్మల్ పోలీస్ టైగర్స్ ట్రోఫీని ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిలతో పాటు భైంసా ఏఎస్పీ రాజేష్ మీనా , నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్ , ఇన్స్పెక్టర్లు ప్రవీణ్ కుమార్, కృష్ణ, ఆర్ ఐ లు రామ్ నిరంజన్ రావ్, రామకృష్ణ, ఎస? లు, ఆర్ ఎస? లు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.







# తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పై అసభ్యకర వ్యాఖ్య లు తగదు

**ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఎస్పీకి ఫిర్యాదు**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 21, (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమం త్రి హోదాలో రేవంత్ రెడ్డి మా జీ, తొలి తెలంగాణ రాష్ట్ర ము ఖ్యమంత్రి కేసీఆర్ పై అసభ్యకర పదజాలంతో వ్యాఖ్యలు చే యడం సమంజసం కాదని, ఆ వ్యాఖ్యలను వెంటనే ఉపసం హరించుకోవాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి అసభ్య కర వాక్యలు ముఖ్యమంత్రి స్థా యిని దిగజార్చే విధంగా ఉన్నా యని పేర్కొన్నారు. ఖమ్మం బ హిరంగ సభలో తెలంగాణ తొ లి ముఖ్యమంత్రి,కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పై, బిఆర?స్ పార్టీ శ్రేణులపై ప్రస్తుత ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేసిన అత్యంత రెచ్చగొట్టే, అభ్యంత రకర వ్యాఖ్యలను ఆమె తీవ్రం గా ఖండిస్తూ, ఆసిఫాబాద్ ఎ మ్మెల్యే కోవ లక్ష్మి, బిఆర?స్ పార్టీ నాయకులు బుధవారం జిల్లా ఎస్పీ నితికాపంత్ కి ఫి ర్యాదు చేశారు. రాష్ట్రంలో శాం తిభద్రతలకు విఘాతం కలిగిం చేలా, ద్వేషాన్ని, బెదిరింపుల ను ప్రోత్సహిస్తున్న ముఖ్య మం త్రి రేవంత్ రెడ్డి పై తక్షణమే చ ట్టపరమైన చర్యలు తీసుకోవా లని వారు ఈ సందర్భంగా ఆ మె డిమాండ్ చేశారు. ఈ కా ర్యక్రమంలో మాజీ సింగిల్ విం డో చైర్మన్ అలిబిన్ అహ్మద్, బి ఆర్ ఎస్ నాయకురాలు మ ర్సుకోల సరస్వతి, టౌన్ ప్రెసి డెంట్ అహ్మద్, సర్పంచ్ లు బు ర్స పోచయ్య, చూనార్కర్ సతీ ష్, ఉప సర్పంచ్ మామిడి ల క్ష్మి, చిలువేరు వెంకన్న, పొన్నా ల నారాయణ, అహ్మద్, నిస్సా ర్, గంధం శ్రీనివాస్, దూడల అ శోక్, గోపాల్,జావీద్, అన్సార్, సిహెచ్.రవి, సాయి శ్రావణ్, సల్మాన్ ఖాన్, సమాధాన్, శం కర్, సతీష్, తుకారాం, రాకేష్, ధర్మారావు, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కృష్ణని పరామర్శించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**తాంసి, జనవరి 21,( ప్రజా జ్యోతి ):** తాంసి మండల కేంద్ర మాజీ సర్పంచ్ కృష్ణ రోడ్డు ప్రమాదం లో గాయపడి విశ్రాంతి తీసు కుంటున్న విషయం తెలుసుకు న్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాద వ్, బుధ వారం వారిని పలక రించారు వీరి వెంట నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం, ఇందిరమ్మ చీరల పంపిణీ లో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ వెల్లడి



**ఖానాపూర్ జనవరి 21( ప్రజా జ్యోతి ):** తెలంగాణ ప్రజా ప్రభుత్వం మహిళల్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుందని ఖానాపూర్ శాసనసభ్యులు నిర్మల్ జిల్లా పార్టీ అధ్యక్షులు బొజ్జు పటేల్ అన్నారు బుధవారం ఖానాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఖానాపూర్ పట్టణానికి చెందిన మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే మహిళా సంఘాలకు వడ్డీని రుణాలతో పాటు ఉచిత బస్సు టికెట్ బస్సు కొనుగోళ్లకు రుణాలు చిన్న వ్యాపారులతో పాటు పరిశ్రమల ఏర్పాటుకు రుణ సౌకర్యాలు కల్పిస్తుందని చెప్పారు పలువురు కాంగ్రెస్ నాయకులు అధికారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## నూతనంగా ఎన్నికైన జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిని సన్మానించిన నాయకులు

**ఇచ్చోడ, జనవరి 21, (ప్రజా జ్యోతి):** ఇచ్చోడ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన జిల్లా సర్పంచ్ ల ఫో రం అధ్యక్షుడు బోరిగామ స ర్పంచ్ ఆసిఫ్ ఖాన్ ని ఇచ్చోడ మండల కాంగ్రెస్ పార్టీ నాయ కులు ఘనంగా సన్మానించారు. ఈయన తో పాటు జామిడీ స ర్పంచ్ నర్వడే గణపతిని కూడ సన్మానించారు. వీరి తో పాటు అడేగామా కె.సర్పంచ్ రేసు అనసూయ పూత రెడ్డి, కోకో సమన్నూర్ సర్పంచ్ షమీం భాను యూ సుఫ్, లను కూ డా సన్మానించారు. కామగిరి సర్పంచ్ సుప్రియ సుధాకర్, ఉప సర్పంచ్ విష్ణు లకు కూడా సన్మానం చేశారు. ఈ కార్యక్ర? మంలో ఇచ్చోడ మండల అ ధ్యక్షులు కళ్లెం నారాయణ రె డ్డి,బోథ్ నియోజవర్గ మైనార్టీ చైర్మన్ ముస్తఫా, బోథ్ నియో జకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్ కొ త్తూరి లక్ష్మణ్, మాజీ ఉప స ర్పంచ్ షేక్ మహబూబ్, ఆత్మ డైరెక్టర్



షేక్ గౌస్, మాజీ ఎంపి టిసి సభ్యుడు ప్రవీణ్ రెడ్డి, మా జీ ఎంపీటీసీ జాహీద్, జనరల్ సెక్రెటరీ చోలే ప్రభాకర్, వైస్ ప్రె సిడెంట్ శివ కుమార్, మధుక ర్, జగదీష్, ఆశన్న, వెంకట్ రెడ్డి, షఫీ అహ్మద్, మాజీ ఏ ఎంసీ డైరెక్టర్ కదం శివాజీ, వినయ్, హరన్ మారుతి పటే ల్, షేక్ కొద్దూస్, షేక్ జహీర్ గారు తదితరులు పాల్గొన్నా రు.

## కోటి 43 లక్షలచే ప్రాథమిక ఆరోగ్య భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**ఖానాపూర్ జనవరి 21 (ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ పట్టణ కేంద్రంలోనీ డబల్ బెడ్ రూమ్ కొమురం భీం కాలనీ లో కోటి 43 లక్షల రూపాయలు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి భూమి పూజ ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా బొజ్జు పటేల్ ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ కేంద్రంలోగల ప్రజలకు, నాణ్యమైన వైద్యంఅందించడం ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనేది ప్రభుత్వ లక్ష్యం అన్నారు , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోగ్య శ్రీ పతకం పరిమితిని 10 లక్షలకు పెంచారని వివరించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, ఎంపిడిఓ రమాకాంత్,ఎమ్మార్వో సుజాత, మార్కెట్ కమిటీ చైర్మన్ పదిగేల భూషణ్, వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్, ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం,మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోనికేని దయానంద్, పట్టణ



అధ్యక్షులు నిమ్మల రమేష్, మాజీ జిల్లా పరిషత్ కో-సభ్యులు యూసఫ్ ఖాన్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కావలి సంతోష్,మాజీ కౌన్సిలర్ షబీర్ పాషా, కిషోర్ నాయక్, అమౌలనా ఖాన్, కూర్మ శ్రీను కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బోరిగాం సర్పంచ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి

**తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూమయ్య**

**లక్ష్మణచాంద, జనవరి 21 (ప్రజా జ్యోతి):** లక్ష్మణచాంద మండలం బోరిగాం గ్రామంలో ఆదిమ గిరిజన మహిళపై జరిగిన అమానుష దాడి ఘటనపై తుడుందెబ్బ,ఆదివాసి దెబ్బ సంఘం తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. అగ్రకుల అహంకారంతో అమాయక ఆదివాసులపై దాడులు చేసి వారిని మానసికంగా చిత్రహింసలకు గురిచేస్తున్న బోరిగాం గ్రామ సర్పంచ్ కోరేపల్లి మల్లికార్జున్ రెడ్డిని తక్షణమే అరెస్ట్ చేయాలని తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకగారి భూమయ్య డిమాండ్ చేశారు. బుధవారం లక్ష్మణచాంద మండల కేంద్రంలో గల రాధాకృష్ణ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత సర్పంచ్ ఎన్నికల సమయంలో తనకు మద్దతు ఇవ్వలేదన్న పాత కక్షలను మనసులో పెట్టుకుని, సర్పంచ్ మల్లికార్జున్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి గిరిజన మహిళ పోతరాజు చిన్నమ్మపై పక్కా పథకం ప్రకారం దాడికి తెగబడ్డారని ఆరోపించారు. ?స్నానాల గదిలో ఉన్న పోతరాజు చిన్నమ్మను కనికరం లేకుండా బలవంతంగా బయటకు ఈడ్చుకుంటూ వచ్చి, జుట్టు పట్టుకుని వీధిలోకి లాగి కొట్టడమే కాకుండా, సభ్య సమాజం తలదించుకునేలా ఆమెను వివస్త్రను చేసి ఘోరంగా అవమానించడంపై భూమయ్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రెడ్డిలకు ఎదురు తిరుగుతావ అంటూ అత్యంత హీనంగా కులదూషణకు పాల్పడటం సర్పంచ్ అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు. ఈ దాడి సమయంలో బాధితురాలి మెడలో ఉన్న 18 మాసాల బంగారు గొలుసును కూడా నిందితులే అపహరించారని,



ఇది కేవలం దాడి మాత్రమే కాదని, గిరిజనులను భయభ్రాంతులకు గురిచేసే ఒక అరాచక చర్య అని వారు పేర్కొన్నారు సర్పంచ్ పదవిలో ఉండి రక్షణగా నిలవాల్సిన వ్యక్తి, చట్టాన్ని తన చేతుల్లోకి తీసుకుని మహిళా ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం అప్రజాస్వామికమని, అతనికి ఆ పదవిలో కొనసాగే అర్హత లేదని స్పష్టం చేశారు. సంఘటన జరిగి ఇన్ని రోజులవుతున్నా సర్పంచ్?ను అరెస్ట్ చేయకపోవడం వెనుక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయని రెండు రోజుల్లో మల్లికార్జున్ రెడ్డి తో పాటు అతనికి సహకరించిన వారిని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద అరెస్ట్ చేసి జైలుకు పంపాలని, బాధిత కుటుంబానికి పోలీస్ రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ పోలీసులు స్పందించి నిందితులను అరెస్ట్ చేయకపోతే, జిల్లావ్యాప్తంగా ఉన్న ఆదిమ గిరిజన సంఘాలను ఏకం చేసి నిర్మల్ కలెక్టరేట్?ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు సాకి లక్ష్మణ్, మాజీ సర్పంచ్ సూరప్ సాయన్న, గిరిజన నాయకులు భీమన్న, కొప్పుల చిన్నయ్య మరియు పలువురు ఆదివాసి నాయకులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికల్లో అన్ని పా ర్టీలు మాదిగలకు ప్రాధాన్యత కల్పించాలి

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిగ**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 21, (ప్రజా జ్యోతి):** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అన్ని పార్టీలు మాదిగలకు ప్రాధాన్యత కల్పించాలని ఎ మ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిగ డిమాం డ్ చేశారు.అదిలాబాద్ జిల్లా కేంద్రంలో 18 వార్డు రణదీవ్య నగర్ లో జరిగిన ఎమ్మార్పీఎస్ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన అరెల్లి మల్లేష్ మాదిగ మాట్లాడుతూ అదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలో త్వర? లో జరగనున్న మున్సిపల్ ఎ న్నికలలో అన్ని రాజకీయ పార్టీ లు మున్సిపాలిటీ పరిధిలో 49 వార్డులలో జనాభాలో అగ్రభా గాన ఉన్న మాదిగలకు 6 రిజ ర్వేషన్ స్థానాలతో పాటు జన రల్ స్థానాలలో అన్ని పార్టీలు బి ఫామ్ లు కేటాయించి న్యా యం చేయాలని విజ్ఞప్తి చేశా రు. జనరల్ స్థానాల్లో గెలుపు, ఓటములను ప్రభావితం చేసే స్థాయిలో మాదిగల జనాభా ఉందని, ఇట్లాంటి నేపథ్యంలో మాదిగ జాతిని విస్మరించే పార్టీ లు రాజకీయంగా తగు మూ ల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.అన్ని రాజకీయ పార్టీలు ఒకే సామాజిక వర్గాని కి వత్తాసు పలకడం సామాజిక న్యాయానికి తూట్లు పోడవడ మేనని, ఇలాంటి రాజకీయ పా ర్టీలు మాదిగలను ఓట్లు అడిగే నైతిక అర్హత లేదని గుర్తు చేశా రు. మాదిగ జాతి అస్తిత్వాన్ని, ఉనికిని, రాజకీయ ఎదుగుద ల శక్తికి ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియ ర్ నాయకులు సందూరి విన య్ సాగర్, ఆరేపల్లి గణేష్, జి ల్లా కార్యదర్శి గడి చందా మో హన్, పుల్లూరి రాజన్న, చంద ల అశోక్, ఉమేష్, పుష్ప, పో చ?న్న, గంగాధర్, రమేష్, చిన్న య్య, ప్రమోద్, రాజేశ్వర్ తది తరులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేద్దాం

**ఎన్నికల్లోనే పార్టీలు పోటీలు**

**గుడి బడి అభివృద్ధి కార్యక్రమా ల్లో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**తల మడుగు, జనవరి 21, (ప్రజా జ్యోతి):** తలమడుగు మండలంలోని సుంకిడి గ్రామస్తుల కోరిక మేర కు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాద వ్ అయ్యప్ప ఆలయంలో ఎ మ్మెల్యే అనిల్ జాదవ్ షెడ్డు నిర్మించారు. ఈ సందర్భంగా ఆ లయంలో రూ. 15 లక్షలతో ఏ ర్పాటు చేసిన షెడ్డును బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు ప్రారంభించారు. అదేవిధంగా గ్రామంలోని జిల్లా పరిషత్ సె కం కృ ద్భుద్బుడ రీ పాఠశాలలో అదన పు తరగతి గదుల నిర్మాణానికి రూ. 15 లక్షల 50 వేలతో భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసుకుందామని, పాఠశాలకు కచ్చితంగా మరిన్ని తరగతుల నిర్మాణానికి నిధులు తీసుకొస్తామని అన్నారు. పిల్లలు చదువుల్లో రాణించాలని అన్నారు. ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మగ్గిడి నర్సమ్మ, ప్రకాష్ గార్లతో పాటు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ శ్రీ వీరాంజనేయ శివ సాయి సమాజ్ జంగల్ హనుమాన్ 29 వ వార్షికమహోత్సవం





మహా అన్నదాతగా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

40 క్వింటాళ్ల బియ్యం బహుకరణ

**ఖానాపూర్ జనవరి 21 (ప్రజాజ్యోతి):** పవిత్ర ఉత్తర వాహిని గౌతమీనది తీరం నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో 29 సంవత్సరాల క్రితం నిర్మించిన బాబా మందిరం శ్రీ శ్రీ వీరాంజనేయ శివ సాయి సమాజ్ జంగల్ హనుమాన్ వార్షిక మహోత్సవం బుధవారం ఘనంగా జరిగింది ఈ సందర్భంగా పట్టణ బాబా జాతరకు ఖానాపూర్ కడెం దస్తురాబాద్ పెంబి మామడ మల్లాపూర్ మండలాలకు చెందిన భక్తులు బాబాను దర్శించుకున్నారు సాయిబాబా జాతరకు విచ్చేసిన భక్తులకు మహా అన్నదాతగా 40 క్వింటాళ్ల బియ్యాన్ని స్థానిక శాసనసభ్యులు నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులువెడ్మ బొజ్జు పటేల్ బహుకరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖానాపూర్ పట్టణం ఆధ్యాత్మిక శోభ కలిగిందని పట్టణంలోని అన్ని ఆలయాల్లో వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించుకోవడం పట్ల పట్టణ పట్టణ ప్రజల్ని పార్టీల కతీతంగా దైవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారందరినీ అభినందించారు ఎమ్మెల్యే చే అదిలాబాద్ గోపాలకృష్ణ మందిరం పీఠాధిపతి యోగానంద సరస్వతి బాబా ఆలయ అర్చకులు శశిధర శర్మలు మొదట అన్నదాన పూజ నిర్వహించి భక్తుల అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యేబొజ్జు పటేల్ భోజనం చేసి ప్రారంభించారు ఆలయంలో జాతర సందర్భంగా లక్ష్మీనారాయణ కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు మహోత్సవంలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పాల్గొన్న సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజ పూర్ణకుంభ స్వాగతం పలికి ఆలయ పండితులు రామోజుల రామకృష్ణ శర్మ యోగానంద సరస్వతి పలగుట్ట నందిపేట కు చెందిన కేదరి నంద స్వామి లు ఆశీర్వాదాలు అందించి బాబా కండువా కప్పి సత్కరించారు.. సాయిబాబా జాతర సందర్భంగా పట్టణంలో వివిధ రకాల దుకాణాలతో పాటు సర్కస్ తదితర సంస్కృత కార్యక్రమాలు జరిగాయి వార్షికోత్సవం సందర్భంగా బాబాకు ప్రత్యేక పూజలతో పాటు అభిషేకం చేసి ప్రత్యేక అలంకరణతో భక్తుల దర్శనార్థం ఆకర్షణంగా తయారు చేశారు బాబా దర్శనానికి వేలాదిగా భక్తులు తరలి వచ్చారు ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కొక్కుల ప్రదీప్ రామ నాయక్ తోట సమితి కమిటీ సభ్యులు, తో పాటు ఎమ్మెల్యే వెంట ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ భూషణ్,మాజీద్ కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు దొనికేని దయానంద్ నిమ్మల రమేష్ మాజీ మున్సిపల్ చైర్మన్ లు అంకం రాజేందర్ రాజురా సత్యం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కావాలి సంతోష్ శేషాద్రి గంగాధర్ ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ మండల తాసిల్దార్ సుజాత రెడ్డి ముఖ్య,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**బాబాను దర్శించుకున్న పలువురు ప్రముఖులు**

వార్షికోత్సవ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జి పటేల్ తో పాటు బిజెపి నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితిష్ రాథోడ్ బి ఆర్ ఎస్ అసెంబ్లీ ఇన్చార్జి జాన్సన్ నాయక్ ఖానాపూర్ కమిషనర్ సుందర్ సింగ్ మండల తహసిల్దార్ సుజాత రెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ అజయ్ కుమార్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ పాల్గొని శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సిఐ అజయ్ కుమార్ తో పాటు ఖానాపూర్ కడెం పెంబి దస్తురా బాద్ ఎస్సైలు రాహుల్ హనుమాన్లు సాయికృష్ణ సాయికిరణ్ తో పాటు పలువురు పోలీసులు బందోబస్తులకు పాల్గొని జాతర సందర్భంగా ఎలాంటి సంఘటన జరగకుండా చూశారు జాతర సందర్భంగా ఆర్ టి సి బస్సులు ఇతర వాహనాలను కొమరం భీమ్ చౌరస్తా నుండి తర్లపాడు రోడ్డు గాంధీనగర?న్టీఆర్ చౌక్ మీదుగా ఖానాపూర్ కు తరలించారు



# పులజిబాబా ఆలయ వార్షికోత్సవానికి హాజరయిన - ఎమ్మెల్యే

ధ్యానం చేస్తే ఏదైనా సాధించవచ్చు

**నేరడిగొండ జనవరి 21(ప్రజా జ్యోతి):** నేరడిగొండ మండలంలోని వాగ్దారి గ్రామంలో గల శ్రీ సద్గురు పులజిబాబా ఆలయ 23వ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పూజ అనంతరం గ్రామస్తులు ఎమ్మెల్యే ని సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. పులజిబాబా చెప్పిన మాట ధ్యానం వల్ల ఏదైనా సాధించొచ్చు అనే మాట నిజమని అన్నారు. 1987 లో కాలినడన పట్నాపూర్ వెళ్లి పులజిబాబాని కలవడానికి వెళ్లడం జరిగిందన్నారు. పులజిబాబా మాటలు విన్నవారు మంచిమార్గాల్లో కొనసాగుతున్నారని అన్నారు. వీరి వెంట సర్పంచ్ విజయ్, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, ప్రీతం రెడ్డి, దేవేందర్ రెడ్డి, ఆడేళ్ళ, సురేందర్, సోయం లక్ష్మణ్, మారుతి, సోమన్న, గోపి గణేష్, శ్రీధర్ రెడ్డి, పాటు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యలను పరిష్కరించడమే నా లక్ష్యం

సర్పంచ్, రాథోడ్ వినేష్

**నేరడిగొండ జనవరి 21 ( ప్రజా జ్యోతి):** నేరడిగొండ మండలంలోని బొరిగాం గ్రామంలో బుధవారం సర్పంచ్ రాథోడ్ వినేష్, పంచాయతీ కార్యదర్శి కటకం శ్రీనివాస్ పర్యటించారు. గ్రామంలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, గ్రామస్తులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని పలు వీధుల్లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం, సీసీ రోడ్ల అవసరం వంటి అంశాలపై సర్పంచ్, కార్యదర్శి ప్రత్యేక దృష్టి సారించారు. ఏయే ప్రాంతాల్లో మురికినీటి కాలువలు అస్తవ్యస్తంగా ఉన్నాయో, ఎక్కడ కొత్తగా సీసీ రోడ్లు నిర్మించాల్సిన అవసరం ఉందో గ్రామస్తుల సూచనల మేరకు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాథోడ్ వినేష్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రాధాన్యత క్రమంలో అన్ని వీధుల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి కటకం శ్రీనివాస్ మాట్లాడుతూ, గుర్తించిన సమస్యలపై అంచనాలు రూపొందించి త్వరలోనే అభివృద్ధి పనులు ప్రారంభించేలా చర్యలు చేపడతామని వెల్లడించారు. ప్రజా ప్రతినిధులు స్వయంగా గ్రామంలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకోవడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



# 23 నుంచి పి.డి.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర 23వ మహా సభలు జయప్రదం చేయండి

- జిల్లా అధ్యక్షుడు సిడాం సాయి కుమార్
- వాల్ పోస్టర్ విడుదల

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 21, (ప్రజా జ్యోతి):** ఈ నెల 23 ,24 ,25 తేదీలలో ఖమ్మం జిల్లా కేంద్రంలో పి. డి. ఎస్.యు తెలంగాణ రాష్ట్ర 23 వ మహాసభలు జరుగు తాయ ని, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయ ప్రదం చేయాలని పి.డి.ఎస్. యు జిల్లా అధ్యక్షుడు సిడాం సాయికుమార్ అన్నారు. అది లాబాద్ జిల్లా కేంద్రంలోనీ సం ఘ కార్యాలయంలో పి.డి.ఎ స్. యు తెలంగాణ రాష్ట్ర 23 వ మహాసభల వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అధ్యక్ష కార్యద ర్శులు సాయికుమార్ అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రా ష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు తీ రని అన్యాయం చేస్తున్నదని, యువతకు ఉపాధి లేక నిరు ద్యోగులుగా మారుతూ ఉద్యోగ నోటిఫికేషన్లు లేక రోడ్లపై తిరు గుతున్నా క్యాలెండర్ లేదని, విద్యార్థులకు రావలసిన స్కా లర్షిప్స్, మెస్ బిల్లులు విడుద ల చేయడం లేదని,తెలంగాణ ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకు రావడానికి కార్యాచరణ రూ పొందించడానికి, విద్యార్థులకు విజ్ఞానిక తరగతులు నిర్వహిం చడానికి ఖమ్మం వేదికగా జరగ నున్న మహాసభలను విజయ వంతం చేయాలని కోరారు. నా యకులు రాకేష్, సిద్దు, కిరణ్, యువరాజ్, చెందు, భాస్కర్ గౌడ్, భాస్కర్, మోహన్, శివ కుమార్, గొల్ల నవీన్, సాయి కుమార్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



# 11వ, 12వ వార్డులలో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన , పట్టణానికి 15 కోట్లు మంజూరు చేశాం

**ఎమ్మెల్యే బొజ్జు పటేల్**

**ఖానాపూర్ జనవరి 21( ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ పట్టణ అభివృద్దే లక్ష్యంగా సీసీ రోడ్లు డ్రైనేజీల నిర్మాణ పనులకు బుధవారం ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ భూమి పూజ చేసి ప్రారంభించారు ఇప్పటికే పట్టణ పురపాలక సంఘానికి 15 కోట్ల రూపాయలు మంజూరు చేశామని ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఖానాపూర్ మున్సిపల్ పరిధిలో జరుగుతున్న పనులకు త్వరితగతిన టెండర్లు పూర్తయ్యా యన్నారు. పట్టణ ప్రజలకు మౌలిక వసతులు మెరుగుపరచాలనే ధ్యేయంతో చేపట్టిన ఈ పనుల ద్వారా వార్డు వాసులకు రాకపోకలు సులభమవడంతో పాటు పారిశుధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించ నుందన్నారు. ప్రతిపక్షాలు అసత్యాలు ప్రచారం చేస్తూ దుష్ప్రచారం చేస్తున్నారన్నారని అన్నారు మున్సిపల్ అభివృద్ధిలో కొన్ని బిల్డింగ్ లను ఇతర ప్రదేశాలకు తరలింపు జరుగుతుందన్నారు. కేవలం భూమి పూజ చేసి ప్రారంభం చేసేవి ఉన్నాయన్నారు. జగన్నాథ్ చౌక్ నుంచి మెటపల్లీ వెళ్ళే దారి నుంచి మస్కాపూర్ రోడ్లు వెంటనే పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ



చేశారు.. పనుల ప్రారంభం సందర్భంగా ఎమ్మెల్యే వార్డు ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాజీద్ మున్సిపల్ మాజీ చైర్మన్లు రాజుర సత్యం అంకం రాజేందర్ మాజీ వైస్ చైర్మన్ కావలి సంతోష్ ఎమ్మార్వో సుజాత రెడ్డి మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ అధికారులు, కాంగ్రెస్ పార్టీనాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె

**బిజెపి ప్రభుత్వానికి కనువిప్పు కావాలి**

**సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ పిలుపు**

**నిర్మల్, జనవరి 21 (ప్రజా జ్యోతి ):** నిర్మల్ జిల్లా బైంసా మున్సిపాలిటీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఫిబ్రవరి 12 న దేశవ్యాప్త సమ్మెలో కార్మికుల, రైతులు, వ్యవసాయ కూలీలు భాగస్వాములు కావాలని ఆ సంఘాల నేతలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వమేమో జీవో ప్రకారం వేతనాలు అమలు చేస్తున్ననని నిండు అసెంబ్లీలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మాట్లాడడం జరిగింది కాని బైంసా మున్సిపాలిటీలో జీవో 60 ప్రకారము, కార్మికులకు వేతనాలు అమలు చేయడంలో జిల్లా కలెక్టర్ కి, కమిషనర్ కి జీవో లను పక్కకు పెట్టి తక్కువ వేతనంతో శ్రమ దోపిడీ చేస్తున్న జిల్లా కలెక్టర్ ఇప్పటివరకు నవంబర్, డిసెంబర్ నెల 12 మంది కార్మికుల వేతనము వాళ్ళ బ్యాంక్ డబ్బులు జమ కాలేదు. వెంటనే డబ్బులు చెమ చేయాలి, పెండింగ్ లో ఉన్న సంవత్సరం కాలం పిఎఫ్ డబ్బులు వెంటనే జమ చేయాలి. ఆశ,అంగన్వాడి, మధ్యాహ్న భోజన,పట్టణ ఆర్పీలు, కార్మికులకు కనీస వేతనం 26,000 పెంచాలి, ఉద్యోగ భద్రత కల్పించాలి.ఎన్డీఏ హయంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలు మార్చవద్దని కేంద్ర కార్మిక సంఘాలు ఎంత హితవు పలికిన పేడదోవన పెట్టారన్నారు. బీహార్ ఎన్నికల తర్వాత మరింత వేగం పెంచిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గంలో ఎంత వ్యతిరేకత వచ్చినప్పటికీ, తమ విధానాలు అమలు చేయడం బిజెపి లక్ష్యంగా పెట్టుకుందని అర్థమవుతుందన్నారు. బిజెపి



విధానాలను తిప్పికొట్టేందుకు కార్మికులకు పెద్ద ఎత్తున కదిలి రావాలని పిలుపునిచ్చారు.సంఘటిత, అసంఘీత కార్మికులు వీధుల్లోకి వచ్చి పోరాటం చేయడం ద్వారా బిజెపి ప్రభుత్వ తలొగ్గాలా ఉండాలన్నారు. లేదంటే బిజెపికి షాక్ తగలదని ఎద్దేవా చేశారు. పోరాడి సాధించిన 8 గంటలను 10 గంటలు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఫిబ్రవరి 12న సమ్మెకు రాష్ట్రంలో ప్రధాన సంఘటిత రంగాలైన రవాణ రంగాలైన రైల్వే, బస్సు, ఆటో లను నిలుపుదల చేయలన్నారు. బ్యాంకు, ఇన్సూరెన్స్, అన్ని రంగాల కార్మికులు ముందుండి పోరాడితే తప్ప ఈ సమ్మె విజయవంతం కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పాలు చేసిన సమ్మె విజయవంతం కావడం ఖాయమన్నారు. ఈ బైంసా మున్సిపల్ అధ్యక్షుడు కదం బాబు, ఉపాధ్యక్షులు నాగన్న, వికాస్, గంగా,విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి గందేవర్ శివరాం, సహాయ కార్యదర్శి, ఎల్లప్ప, ప్రదీప్, సునీల్, కోశాధికారి సలీం తదితరులు పాల్గొన్నారు,

## పట్టణ అభివృద్ధికి ఎమ్మెల్యే కృషిపట్ల హర్షం వ్యక్తం చేసిన తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజు సత్యం

**ఖానాపూర్ జనవరి 21 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 11,12వ వార్డులలో పట్టణ అభివృద్ధి లక్ష్యంగా సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనుల ప్రారంభోత్సవం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గురువారం పనులు ప్రారంభం చేయడం హర్షనీయమని మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజు రా సత్యం ఒక ప్రకటనలో తెలిపారు పట్టణ ప్రజలకు మౌలిక వసతులు మెరుగుపరచాలనే ధ్యేయంతో చేపట్టిన ఈ పనుల ద్వారా వార్డు వాసులకు రాకపోకలు సులభమవడంతో పాటు పారిశుద్ధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించిందని అన్నారు రానున్న రోజుల్లో మరింత అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే ఆమెను ఇవ్వడం పట్ల ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియ చేస్తున్నట్లు సత్యం అన్నారు



# గొర్రెలకు మేకలకు మసూచి వ్యాధి నివారణ టీకాలు

**నేరడిగొండ జనవరి 21( ప్రజా జ్యోతి):** అదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం లోని సుర్దాపూర్ గ్రామంలో ఈరోజు ఉదయం నేరడిగొండ పశు వైద్య డాక్టర్ రాథోడ్ జీవన్ ఆధ్వర్యంలో గొర్రెలకు మేకలకు గోట్ ఫ్యాక్స్ వ్యాక్సిన్ మసూచి వ్యాధి నివారణ టీకాలను సుర్దపూర్ గ్రామ సర్పంచ్ రాథోడ్ సునీత - మధుకర్ చేతుల మీదుగా టీకాలను ప్రారంభించారు. అనంతరం పశు వైద్య డాక్టర్ రాథోడ్ జీవన్ ప్రజలతో గ్రామ మాట్లాడుతూ. ప్రజలందరూ కూడా తమ తమ గొర్రెలకు మేకలకు పశు వులకు తప్పకుండా మసూచి వ్యాధి నివారణ టీకాలను ఇప్పించాలని మసూచి నివారణ టీకాలను ఇప్పించడం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించి తెలియజేశారు. ఇందులో పశువైద్య డాక్టర్ రాథోడ్ జీవన్, గ్రామ సర్పంచ్ రాథోడ్ సునీత - మధుకర్ సిబ్బంది. వెంకన్న, కూన సురేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ గడ్డ బీజేపీ అడ్డా

**జిల్లాలోని అన్ని మున్సిపల్ స్థానాల్లో కాషాయ జెండా ఎగరాలి**

**జిల్లా మున్సిపల్ ఎన్నికల కన్వీనర్, బీజేపీ నాయకులు రావుల రాంనాథ్**

**నిర్మల్, జనవరి 21 (ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడూ వచ్చిన నిర్మల్ జిల్లాలో కాషాయ జెండా ఎగరడం ఖాయమని జిల్లా మున్సిపల్ ఎన్నికల కన్వీనర్, బీజేపీ సీనియర్ నాయకులు రావుల రాంనాథ్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అన్నారు. గతంలో నిర్మల్ ప్రజలు ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ నీ ఎలా ఆదరించారో అదే తీర్పు రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సైతం ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యంగా మొన్నటికి మొన్న నిర్మల్ నియోజకవర్గంలో 80 కి పైగా సర్పంచ్ స్థానాలను, జిల్లా వ్యాప్తంగా 200 కు పైగా సర్పంచ్ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు గెలుపొందారని గుర్తుచేశారు. ఇందులో భాగంగా నిర్మల్ లోని 42 కౌన్సిలర్ స్థానాలకు, ఖానాపూర్ లోని 12 కౌన్సిలర్ స్థానాలకు, ముధోల్ లోని 26 కౌన్సిలర్ స్థానాలకు సంబంధించి బీజేపీ తరపున పోటీ చేసే అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నిర్మల్ మున్సిపల్ కు సంబంధించి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం (గాజుల పేట్), (ముధోల్) భైంసా మున్సిపల్ కు సంబంధించి ఎమ్మెల్యే నివాసం వద్ద, ఖానాపూర్ మున్సిపల్ కు సంబంధించి అక్కడి బీజేపీ పార్టీ కార్యాలయంలో దరఖాస్తుల స్వీకరణ ఉదయం. 9 గం.ల నుండి, సాయంత్రం 5 గం.ల వరకు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ మున్సిపల్ ఎన్నికల కన్వీనర్ కరిపే విలాస్, కో కన్వీనర్ లు మేడిసెమ్మ రాజు, మార గంగారెడ్డి నాయకులు డా. మల్లికార్జున్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ

**నిర్మల్, జనవరి 21 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భైంసా సబ్?డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన 7 మంది అర్జిదారుల ఫిర్యాదులను స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించారు. ఫిర్యాదు దారుల ఎదుటే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని సూచించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**కుటుంబ వివాదాల పరిష్కారంలో షీ టీం పాత్ర**

ఈ కార్యక్రమంలో వచ్చిన కొన్ని కుటుంబ సమస్యలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ ద్వారా కుటుంబాలు తిరిగి కలుసుకోవడం జరిగింది. ప్రజలు నిర్మల్ వరకు రావడం కష్టంగా ఉండగా,



భైంసాలోనే కౌన్సిలింగ్ కల్పించడం పై ఎస్పీ చూపిన ఆలోచనను బాధితులు సంతృప్తిని వ్యక్తం చేశారు.

**పెండింగ్ ఫిర్యాదులపై సమీక్ష**

ఈ సందర్భంగా గతంలో గ్రీవెన్స్?లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కార స్థితి, ఇంకా పెండింగ్?లో ఉన్న ఫిర్యాదుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని పెండింగ్ లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలన్నారు.

## నేటితో ముగియ నున్న శ్రీ వరసిద్ధి వినాయక 15వ వార్షికోత్సవ వేడుకలు

**లక్ష్మణ చాంద, జనవరి 21 (ప్రజా జ్యోతి) :** మండలంలోని చింతల చాంద గ్రామంలో కొనసాగుతున్న శ్రీ వరసిద్ధి వినాయక 15 వ వార్షికోత్సవ వేడుకలను గ్రామస్తులు ఘనంగా నిర్వహిస్తున్నారు. విఘ్నాలను తొలగించే విగ్నేశ్వరున్ని దర్శిస్తే అన్ని శుభాలు జరుగుతాయని భక్తుల విశ్వాసం. నేటితో వార్షికోత్సవ కార్యక్రమాలు ముగుస్తున్నాయి. నేడు గురువారం రోజున స్వామివారికి కళ్యాణం, పల్లకి సేవ,అన్నదాన కార్యక్రమం తో పాటు జాతరను నిర్వహిస్తారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులై స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందుకొని వార్షికోత్సవాన్ని విజయవంతం



చేయాలని గ్రామ సర్పంచ్ ఓడ్నాల వెంకటి, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు కోరుతున్నారు.

## అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇళ్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**నూతన గృహాన్ని ప్రారంభించి న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**దంతన్ పల్లిలో వైభవంగా గృ హా ప్రవేశ మహోత్సవం**

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 21, (ప్రజా జ్యోతి):** ఆరుగులైన ప్రతి పేదవాడికి అంత ఇల్లు కల్పించడమే ప్రభు త్వ లక్ష్యమని తెలంగాణరాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆది లాబాద్ జిల్లా ఉట్నూర్ మండ ల పరిధిలోని దంతన్?పల్లి గ్రా మంలో బుధవారం పండుగ వాతావరణం నెలకొంది. గ్రా మానికి చెందిన లింగంపెల్లితా రమ్మ నూతనంగా నిర్మించుకు న్న ఇందిరమ్మ గృహానికి నిర్వ హించిన గృహ ప్రవేశ మహో త్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మ ల్లు భట్టి విక్రమార్క ముఖ్య అ తిథిగా హాజరై, నూతన గృహా న్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గృహ యజ మాని తారమ్మను పట్టు చీర అందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమం త్రి మాట్లాడుతూ, అర్హులైన ప్ర తి నిరుపేదకు సొంత ఇల్లు క ల్పించడమే ప్రభుత్వ ప్రధాన ల క్ష్యం అని స్పష్టం చేశారు. గతం లో ఇచ్చిన హామీ మేరకు రా ష్ట్రవ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, ప్రతి నియోజక వ ర్గానికి 3,500 ఇళ్ల చొప్పున కే టాయించామని తెలిపారు. ప్ర త్యేకంగా ఆదిలాబాద్ జిల్లా అ భివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొంటూ, ఇప్పటి వ రకు జిల్లాకు రూ.150 కోట్ల ని ధులను మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చే స్తూ, పనుల పురోగతిని బట్టి వారం వారం లబ్ధిదారుల ఖా తాల్లో నేరుగా నిధులు జమ చేస్తున్నామని తెలిపారు. ఇంది రమ్మ ఇళ్ల మంజూరు ఒక నిరం తర ప్రక్రియగా కొనసాగుతుంద ని, అర్హులైన ప్రతి



ఒక్కరికీ దశ లవారీగా ఇళ్లు మంజూరు చే స్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ నూ తన సంవత్సర, సంక్రాంతి శు భాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు గ్రామానికి చే రుకున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు, మం త్రి లక్ష్మణ్, ఎమ్మెల్యే వెడ్మ బొ జ్జు పటేల్?కు గ్రామస్తులు డప్పు వాయిద్యాలు, పూలతో ఘన స్వాగతం పలికారు. అనంత రం గ్రామంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివా ళులర్పించారు. గృహ యజ మాని తారమ్మతో పాటు వారి కుటుంబ సభ్యులకు మంత్రు లు ప్రత్యేకంగా శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి కి అంబేద్కర్ చిత్రపటాన్ని అందించి సత్క రించారు. ఈ కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటీడీఏ పీవో యు వరాజ్ మర్మట్, సం బంధిత శా ఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, పెద్ద సంఖ్య లో గ్రామస్థులు పాల్గొన్నారు.



## గాంధీ నగర్ లో ఇందిరమ్మ చీరల పంపిణీ

**మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కావాలి సంతోష్**

**ఖానాపూర్ జనవరి 21 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ పట్టణ మున్సిపాలిటీలోని ఒకటో వార్డులో స్థానిక శాసనసభ్యులు వెడమ బొజ్జు పటేల్ ఆదేశానుసారం ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసినట్లు తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కావలి సంతోష్ తెలిపారు ఈ ప్రాంత అభివృద్ధికి తన హాయంలో తన వంతు కృషి చేశానని రానున్న రోజుల్లో ఎమ్మెల్యే బొద్దు పటేల్ సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో బాలసంకుల రాజేందర్ శారదా మొప్మా రమేష్ గాంధీనగర్ అశోక్ నగర్ కు చెందిన కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## నేడు శ్రీ సత్య సాయి ప్రేమవాహిని రథ యాత్ర

**ఖానాపూర్ జనవరి 21 (ప్రజా జ్యోతి ):** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి సందర్భంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో గురువారం శ్రీ సత్య సాయి ప్రేమవాహిని ప్రత యాత్ర



జరుగుతుందని వివాహకులు తెలిపారు మధ్యాహ్నం ఒంటిగంటకు శ్రీ వీరాంజనేయ శివ సాయి దేవాలయం నుండి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవాలయం వరకు రథయాత్ర జరుగుతుందని భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని శ్రీ సత్య సాయి తెలంగాణసేవా సంస్థ నిర్మల్ జిల్లా భీమ్ సింగ్ చింతపండు సత్యనారాయణ చిక్యాలా రత్నాకర్ రావు పాల గంగాధర్ తదితరులు తెలిపారు

## రాష్ట్ర స్థాయికి ఎంపిక అయిన విద్యార్థులకు అభినందన

**సారంగాపూర్, జనవరి 21,ప్రజా జ్యోతి:** స్కూల్ గేమ్ ఫెడరేషన్ నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చించోలి బి విద్యార్థులు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. అండర్ 17 సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన వారు,అనన్య(10), తబస్సుమ్ (10) ఈశ్వర్ (9) వీరికి నిజామాబాద్ జిల్లా కమ్మర్ పల్లి లో పోటీలు ఉంటాయని, అండర్ 14 లో రగ్బీ పోటీలకు ఎంపికైన విద్యార్థులు కార్తీక్ 7, సరిత 7, నిత్యశ్రీ 8, లాస్య 8క్లాస్ వీరికి రాష్ట్రస్థాయి పోటీలు డోర్నకల్( మహబూబా



బాద్ ) లో పోటీలు ఉంటాయని అన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు పీడీ అన్నపూర్ణ,గ్రామ సర్పంచ్ వన్నెల సాయన్న,ప్రధానోపాధ్యాయులు మునిందర్ రాజు, పాఠశాల సిబ్బంది అభినందించరు.

# సబ్ స్టేషన్లను మంజూరు చేయాలని ఉపముఖ్యమంత్రి కి వినతి

**బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**



**నేరడిగొండ జనవరి 21 ( ప్రజా జ్యోతి):** ఈరోజు ఉట్నూర్ మండలానికి వచ్చిన తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గంలోని పలు ప్రధాన సమస్యలపై వినతిపత్రం అందజేశారు.

1. బోథ్ మండలంలోని ధన్నూర్ బి, కౌట బి మరియు నెరడిగొండ మండలంలోని కుప్టి, తలమడుగు మండలంలోని కుచులపూర్, భీంపూర్ మండలంలోని కరంజి గ్రామాల్లో నూతన కరెంట్ సబ్ స్టేషన్లు మంజూరు చేయాలి.
2. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో గల ప్రధాన సమస్య విద్యుత్ లైన్ షిఫ్టింగ్ కి అనుమతులు ఇవ్వాలి.
3. పిప్రి లో అంబెడ్కర్ భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలి.
4. ఇచ్చొడ షాదీఖాన మంజూరు చేయాలి.
5. బోథ్ నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు చేయాలి.
6. నియోజకవర్గంలో పలు గ్రామాల్లో ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేయాలి.
7. బోథ్ నియోజకవర్గంలో పెండింగులో ఉన్న బీటీ రోడ్లకు అటవీ అనుమతుల కొరకు చర్యలు చేపట్టాలి.

దీనికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారు.

# రోడ్డు భద్రతా మాసోత్సవాల- 'అరైవ్ అలైవ్' లో రంగోలి పోటీలు

- రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడమే లక్ష్యం
- జనవరి 25, డైట్ కళాశాల మై దానం, మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 6 గంటల వరకు
- మొదటి మూడు స్థానాలకు జ నవరి 26న జిల్లా పోలీసు కా ర్యాలయంలో అవార్డుల ప్రదా నం
- పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికే ట్లు అందజేత
- పెద్ద ఎత్తున మహిళలు, యువ తులు పాల్గొనాలని పిలుపు
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 21,( ప్రజా జ్యోతి):** రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా 'అరైవ్ అలైవ్' కా ర్యక్రమంలో భాగంగా ఆదిలా బాద్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వ ర్యంలో రంగోలి (ముగ్గుల) పో టీలు నిర్వహించనున్నట్లు జి ల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీ ఎస్ తెలిపారు. ఈ పోటీలు జనవరి 25వ తేదీన మధ్యా హ్నం 3 గంటల నుంచి సా యంత్రం 6 గంటల వరకు ఆ దిలాబాద్? పట్టణం లోని డైట్ కళాశాల మైదానం లో జరుగు తాయని తెలిపారు. రోడ్డు ప్ర మాదాల నివారణపై ప్రజల్లో అ వ గా హ న పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్య మని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సుర క్షితంగా ప్రయాణించాలని జి ల్లా ఎస్పీ సూచించారు. ఈ రం గోలి పోటీల్లో ప్రతిభ కనబరి చిన మొదటి మూడు స్థానా లకు బహుమతులు అంద జే యడంతో పాటు, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్ ఇవ్వ నున్నట్లు పేర్కొన్నారు.అలాగే ఉత్తమ ప్రతిభ కనబరిచిన వా రికి జనవరి 26వ తేదీన జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అవార్డు లు అందజేయడం జరుగు తుందని తెలిపారు. మహిళ లు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్డు భద్రత సందేశాన్ని సమాజానికి చేరవే యాలని జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు.



**వార్షికోత్సవ సందర్భంగా కళ్యాణోత్సవంలో పాల్గొన్న అసెంబ్లీ బి ఆర్ ఎస్ ఇంచార్జ్ జాన్సన్ నాయక్**

**ఖానాపూర్ జనవరి 21 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలో శ్రీ వీరాంజనేయ శివ సాయి జంగల్ హనుమాన్ ఆలయంలో 29వ బాబా వార్షికోత్సవం సందర్భంగా లక్ష్మీనారాయణుల కళ్యాణోత్సవం లో అసెంబ్లీ ఇన్చార్జ్ జాన్సన్ నాయక్ పాల్గొన్నారు సందర్భంగా ఆలయ కమిటీ ప్రత్యేక పూజలు నిర్వహించి సన్మానించారు ఈ కార్యక్రమంలో టిఆర్?స్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు రాజ గంగన్న గౌరీకర్ రాజు నాయకులు కరిపే శ్రీనివాస్ కారింగుల సుమన్ తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు అనంతరం బాబాను దర్శనం చేసుకొని జాన్సన్ నాయక్ తీర్థప్రసాదాలు స్వీకరించారు

## ఖానాపూర్ బాబా వార్షికోత్సవంలో పాల్గొన్న జిల్లా బిజెపి అధ్యక్షులు రితీష్ రాథోడ్

**ఖానాపూర్ జనవరి 21 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలో శ్రీ శ్రీ వీరాంజనేయ శివ సాయి సమాజ్ జంగల్ హనుమాన్ పాప ఆలయంలో 29వ వార్షికోత్సవం సందర్భంగా నిర్మల్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు రితిష్ రాథోడ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రత్యేక పూజలు నిర్వహించి సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీతోపాటు అర్చకులు రాము జుల శశిధర్ శర్మ బిజెపి నాయకులు ఆకుల శ్రీనివాస్ అంక మహేందర్ ఎలిగేటి నారాయణ తదితరులు పాల్గొన్నారు





# విరాట్ హిందూ సమ్మేళనం కి రావాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ కి ఆహ్వానం

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 21, (ప్రజా జ్యోతి)** ఈ నెల 24 (శనివారం) ఆది లాబాద్ పట్టణం లోని డైట్ కళాశాల మైదానం లో నిర్వ హించే విరాట్ హిందూ సమ్మేళ నం కార్యక్రమం కి హాజరు కా వాలని ఆదిలాబాద్ శాసన స భ్యులు పాయల్ శంకర్ ని కలి సి నిర్వాహకులు ఆహ్వాన పత్రి కను అందచేశారు. ఈ కార్యక్ర మంలో భువనేశ్వరి పీఠం నుం డి శ్రీ కమలానంద భారతి తో పాటు దేశ వ్యాప్తంగా ఉన్న పీ ఠా??ధిపతులు హాజరు అవుతు న్నట్లు తెలిపారు. కాశి నుండి వచ్చే వేద పండితుల ఆధ్వ ర్యంలో మహా హారతి నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో నిర్వాహకులు జగదీష్ అగర్వాల్, పడకంటి సూర్య కాంత్, సుభాష్ జాదవ్, సంతో ష్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలలో బిజెపి జెండా ఎగురవేయాలి

**ఎమ్మెల్యే సమక్షంలో బీజేపీలో చేరికలు**



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 21, (ప్రజా జ్యోతి):** ఎన్నికలు వస్తున్నాయంటేనే అన్ని రాజకీయ పార్టీలకు కే. ఆ ర్. కే కాలనీ గుర్తుకు వస్తుంద ని, కానీ ఇప్పటి? వరకు పాలిం చిన కాంగ్రెస్, బీ.ఆర్.ఎస్ ఎ మ్మెల్యే లు ఎన్నడూ ఇక్కడి ప్ర జల గురించి పట్టించుకోలేదని ఆదిలాబాద్ బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. బు ధవారం కె ఆర్ కె కాలనీకి చెం దిన పలువురు యువకులు ఎ మ్మెల్యే సమక్షంలో బీజేపీ లో చేరారు. వారికి ఎమ్మెల్యే కండు వాలు కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే మాట్లాడుతూ కే.ఆర్.కే కాలనీలో రోడ్లపై నడవలేని ప రిస్థితుల్లో ఉన్నప్పుడు తాను సొంతగా తాత్కాలికంగా రోడ్ల సౌకర్యం కల్పించానని గుర్తు చేశారు. వేసవి కాలంలో తాగ డానికి నీళ్లు లేక ఇబ్బంది పడు తున్న ప్రజల సమస్యలను దృ ష్టిలో ఉంచుకొని తమ పాయ ల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నీటి ట్యాంకర్ లను పంపించడం జరిగిందన్నారు. మీ ఆశీర్వా దం తో బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యే లు గెలిచిన తర్వాతనే కేఆర్కే కాలనీలో అభివృద్ధి పనులు జ రుగుతున్నాయని, అందు చే తనే రానున్న మున్సిపల్ ఎన్ని కల్లో సైతం బీజేపీ కి మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు బీజే పీ నాయకులు రాహుల్, రా ము, రత్నాకర్ రెడ్డి, దయాకర్, సాయి, రాము, పద్మా, రేఖ, కా లనీ వాసులు పాల్గొన్నారు.



# ఆదివాసుల సమస్యల పరి ష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది



కొలాం గూడ లో కొమరం సూ రు విగ్రహానికి ఉప ముఖ్యమం త్రి బట్టివిక్రమార్క ఘన నివాళి



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 21, (ప్రజా జ్యోతి):** ఆదివాసుల హక్కుల పరిరక్షణ కోసం, గిరిజనుల ఆత్మగౌరవం కోసం ప్రాణత్యాగం చేసిన వీరు దు కొమురం సూరు త్యాగాలు చిరస్మరణీయమని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్ర మార్క పేర్కొన్నారు. ఉట్నూర్ మండలం కోలంగూడ గ్రామం లో పర్యటించిన ఉప ముఖ్య మంత్రి, రాష్ట్ర మంత్రి అడ్లూరు లక్ష్మణ్, స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తో కలిసి కొము రం సూరు విగ్రహానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఉ పముఖ్యమంత్రి మల్లు భట్టి వి క్రమార్క మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో అణచివేతకు వ్యతి రేకంగా కొమరం సూరు సాగిం చిన పోరాటం నేటికీ స్ఫూర్తి దా యకమని అన్నారు. ఆయన ఆశయాలను సాకారం చేసే ది శగా రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధత తో పనిచేస్తోందని స్పష్టం చేశా రు. గిరిజనుల హక్కుల కోసం కొమురం సూరు సాగించిన పో రాటం ప్రతి తరానికి మార్గదర్శ కమని, ఆయన ఆశయ సాధ న కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. గిరి జనులకు చాలా కాలంగా పెం డింగ్?లో ఉన్న ఆర్ ఓ ఎఫ్ ఆర్ (అటవీ భూమి హక్కుల) పట్టా ల సమస్యను సమగ్రంగా పరి ష్కరిస్తామని, అర్హులైన ప్రతి ఆదివాసీకి న్యాయం జరుగు తుందని భరోసా ఇచ్చారు. ప్ర భుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమ లు చేస్తున్న ఇందిరా సౌర జల గిరి వికాసం పథకం ద్వారా గిరి జన భూములకు సాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించ డ మే లక్ష్యమని వివరించారు. గిరిజనులు సంప్రదాయ పంట లకే పరిమితం కాకుండా, ఆధు నిక సాగు పద్ధతులు, అధిక ఆదాయం ఇచ్చే పంటలను అ వలంబించి ఆర్థికంగా బలో పే తం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రా జార్షి షా, ఎస్పీ అఖిల్ మహాజ న్, పి ఓ యువరాజ్ మర్మాట్, స్థానిక ప్రజాప్రతినిధులు, గిరిజ న సంఘాల నాయకులు, అధి కారులు, పెద్ద సంఖ్యలో ఆది వాసీలు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేరుస్తాం

రూ.200 కోట్లతో యంగ్ ఇండి యా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఉట్నూర్ మండలం కుమ్మరి తాండలో 25 ఎకరాల విస్తీర్ణం లో రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండి యా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్?కు ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. గిరిజన బిడ్డలు అంతర్జాతీయ ప్రమా ణాలతో విద్యనభ్యసించి, దేశ భవిష్యత్తును నిర్మించే ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నదే ప్రభు త్వ ఆకాంక్ష అని పేర్కొన్నారు. ఖానాపూర్ నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల పరిష్కారా నికి రూ.13 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న 33/11 కేవీ విద్యుత్ సబ్?స్టేషన్లకు ఉప ముఖ్యమంత్రి భూమి పూజ ని ర్వహించారు. వీటి ద్వారా రై తులకు, గృహాలకు నాణ్యమై న, నిరంతర విద్యుత్ సరఫరా అందుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స భలో ఉప ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కీ లక సంక్షేమ పథకాలపై సమ గ్రంగా వివరించారు. ప్రజల సం క్షేమశీ కోసం నేరుగా నగదు బ దిలీ ద్వారా ఇప్పటివరకు రూ.1,21,874 కోట్లను ప్రజల ఖాతాల్లో జమ చేసినట్లు తెలి పారు. మహిళా సాధికారత ల క్ష్యంగా ఏటా మహిళా సంఘా లకు రూ.20 వేల కోట్ల వడ్డీ లే ని రుణాలు అందిస్తున్నామని చెప్పారు. వ్యవసాయ రంగం లో రూ.12,500 కోట్లతో 'ఇంది రా సౌర గిరి వికాసం' పథకం అ మలు చేస్తున్నామని, వరికి క్వింటాల్?కు రూ.500 బోనస్? తో పాటు రైతు రుణమాఫీ అమలు చేస్తున్నామని తెలి పారు. 96 లక్షల కుటుంబా లకు సన్నబియ్యం పంపిణీ ద్వారా ఆహార భద్రత కల్పిస్తు న్నామని చెప్పారు. అలాగే గిరిజన మహిళలకు ఆర్? ఓ ఎ ఫ్? ఆర్ భూ హక్కు పట్టాలను ఉప ముఖ్యమంత్రి అందజేశా రు. చిక్మాన్, పులిమడుగు త్రివే ణి సంగమం ప్రాజెక్టులను త్వర లో ప్రారంభిస్తామని వెల్లడించా రు. అనంతరం గిరిజన ది వ్యాంగ విద్యార్థులకు ల్యాప్? టాప్లు పంపిణీ చేసి, గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ క్యాలెండర్?తో పాటు 'జ్ఞానధార' మ్యాగజిన్?ను ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో జి ల్లా కలెక్టర్ రాజర్షి షా, సీఎండీ వరుణ్ రెడ్డి, ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధి కారి యువరాజ్ మర్మాట్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ప్రజాప్రతి నిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొ న్నారు.





## జూనియర్ కళాశాలలో 23న తల్లితండ్రుల సమావేశం

**సారంగాపూర్, జనవరి 21,ప్రజా జ్యోతి:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 23వ తేదిన బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ డైరెక్టర్ ఆదేశాల ప్రకారం ఉదయం 11 గంటలకు మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం ఉంటుందని, కళాశాలలో చదివే ప్రతి విద్యార్థి తల్లి లేదా తండ్రిని కాళాశాలకు తీసుకొని రావాలని ప్రిన్సిపాల్ కందురి శంకర్ తెలిపారు.

## అర్హులైన ప్రతి పేదవాడికి సొం త ఇళ్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 21, (ప్రజా జ్యోతి):** అరుగులైన ప్రతి పేదవాడికి అంత ఇల్లు కల్పించడమే ప్రభు త్వ లక్ష్యమని తెలంగాణరాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆది లాబాద్ జిల్లా ఉట్నూర్ మండ ల పరిధిలోని దంతన్?పల్లి గ్రా మంలో బుధవారం పండుగ వాతావరణం నెలకొంది. గ్రా మానికి చెందిన లింగంపెల్లితా రమ్మ నూతనంగా నిర్మించుకు న్న ఇందిరమ్మ గృహానికి నిర్వ హించిన గృహ ప్రవేశ మహో త్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మ ల్లు భట్టి విక్రమార్క ముఖ్య అ తిథిగా హాజరై, నూతన గృహా న్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గృహ యజ మాని తారమ్మను పట్టు చీర అందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమం త్రి మాట్లాడుతూ, అర్హులైన ప్ర తి నిరుపేదకు సొంత ఇల్లు క ల్పించడమే ప్రభుత్వ ప్రధాన ల క్ష్యం అని స్పష్టం చేశారు. గతం లో ఇచ్చిన హామీ మేరకు రా ష్ట్రవ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, ప్రతి నియోజక వ ర్గానికి 3,500 ఇళ్ల చొప్పున కే టాయించామని తెలిపారు. ఇంది రమ్మ ఇళ్ల మంజూరు ఒక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుంద ని, అర్హులైన ప్రతి ఒక్కరికీ దశ లవారీగా ఇళ్లు మంజూరు చే స్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ నూ తన సంవత్సర, సంక్రాంతి శు భాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు గ్రామానికి చే రుకున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు, మం త్రి లక్ష్మణ్, ఎమ్మెల్యే వెడ్మ బొ జ్జు పటేల్?కు గ్రామస్తులు డప్పు వాయిద్యాలు, పూలతో ఘన స్వాగతం పలికారు. అనంత రం గ్రామంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివా ళులర్పించారు. గృహ యజ మాని తారమ్మతో పాటు వారి కుటుంబ సభ్యులకు మంత్రు లు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి కి అంబేద్కర్ చిత్రపటాన్ని అందించి సత్క రించారు. ఈ కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటీడీఏ పీవో యు వరాజ్ మర్మాట్, సం బంధిత శా ఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, పెద్ద సంఖ్య లో గ్రామస్థులు పాల్గొన్నారు.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు రితీష్ రాథోడ్

**ఖానాపూర్ జనవరి 21 (ప్రజా జ్యోతి):** ఖానాపూర్ మండలంలో ఇటీవల పలు కారణాలతో మరణించిన కుటుంబాలను నిర్మల్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు రితిష్ రాథోడ్ బుధవారం పలు గ్రామాల్లో పర్యటించి పరామర్శించారు. బీజేపీ పట్టణ అధ్యక్షులు కీర్తి మనోజ్ నానమ్మ కీర్తి పోసాని చనిపోవడంతో కుటుంబ సభ్యులను పరామర్శించారు, అలాగే బావాపూర్ (ఆర్) గ్రామంలో మండల ఉపాధ్యక్షులు పుప్పాల పవన్ అలాగే రాజురా గ్రామంలో బొంత భీమేష్?తో పాటు సోమిరెడ్డి శివారెడ్డి, దండుగుల నర్సారెడ్డి,తర్లపాడ్ గ్రామానికి చెందిన బేతి గంగారెడ్డి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వెలిబుచ్చారు ఆయన వెంట అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్, మండల అధ్యక్షులు పుప్పాల ఉపేందర్,జిల్లా నాయకులు మదిరే శ్రీనివాస్,అనీల్ రావు,ఎన్ సంతోష్, బూత్ అధ్యక్షులు ప్రవీణ్, మోహన్, గంగారెడ్డి, నాగరాజు,నాయకులు లక్ష్మణ్, వెంకటేష్, రమేష్,శేఖర్, నవీన్, గుమ్ముల.అశోక్, భీమన్న, ప్రశాంత్, ఉన్నారు.



# నాగోబాను దర్శించుకున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**గిరిజన సంస్కృతిని కాపాడు కోవడమే ప్రభుత్వ లక్ష్యం**

**నాగోబాను దర్శించుకున్న ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క**



**ఆదిలాబాద్ బ్యూరో, జనవరి 21,( ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ గ్రామంలో వెలసిన మెస్రం వంశీయుల ఆ రాధ్య దైవం నాగోబాను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క బుధవారం సాయ త్రం దర్శించుకున్నారు. వారితో పాటు రాష్ట్ర మంత్రి అట్లూరి ల క్ష్మణ్, ఎమ్మెల్యే బొజ్జు పటేల్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఇతర ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారు లు దర్శించుకుని ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ఆలయా నికి చేరుకున్న ఉప ముఖ్య మంత్రికి మెస్రం వంశీయులు, ఆలయ పూజారులు సంప్రదా యబద్ధంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ గర్భాలయంలో నాగోబాకు అ భిషేకాలు నిర్వహించి, పూజ లు చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్ర మార్క మాట్లాడుతూ, నాగో బా జాతర గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు నిలువుటద్ద మని, ఈ పురాతన సంప్రదా యాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన పేర్కొన్నారు. కేస్లాపూర్ నాగోబా ఆలయ అభివృద్ధికి, జాతరకు వచ్చే భక్తుల సౌకర్యా ర్థం అవసరమైన నిధులను ప్రభుత్వం మంజూరు చేస్తుంద ని హామీ ఇచ్చారు. గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయా ల కల్పన, విద్య, వైద్య రంగాల పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సా రించిందని, గిరిజన బిడ్డల అ భివృద్ధికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చా రు. జాతర సందర్భంగా భక్తు లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, పారి శుధ్యం, రవాణా సౌకర్యాలను పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్? ను ఈ సందర్భంగా ఆదేశించా రు. అలాగే, శాంతిభద్రతల పరిరక్షణలో ఎస్పీ అఖిల్ మ హాజన్ ఆధ్వర్యంలో పోలీసు యంత్రాంగం చేస్తున్న కృషిని అభినందించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రిని, మంత్రి, ప్రజాప్రతినిధులు, అధికారుల ను మెస్రం వంశీయులు శాలు వాలతో సన్మానించి, నాగోబ చిత్రపటాలను బహుకరించా రు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు, మెస్రం వంశీయులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు లలో వ్యాధి నిరోధక టీకాలు ఇస్తున్నాము

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత**

**మంచిర్యాల, 21, జనవరి ( ప్రజా జ్యోతి ):** జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు లలో వ్యాధి నిరోధక టీకాలు ఇస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత తెలిపారు . జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత బుధవారం ఆకస్మికంగా హాజీపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నవు నూర్ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో ఆకస్మికంగా సందర్శించారు. నేడు జరుగుతున్న వ్యాక్సినేషన్ కార్యక్ర మాలపై పరిశీలిలన చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్ అనిత మాట్లాడుతూ, వ్యాధి నిరోధక శక్తి పెరగడానికి పుట్టినప్పటి నుంచి 16 సంవత్సరముల వరకు వ్యాక్సినేషన్ కార్యక్రమాలను వ్యాధి నిరోధక టీకాలు పిల్లలకు ఆరోగ్య వివరాలు అందుకోసమని మనము వ్యాధులు రాకుండా తీసుకోవలసిన వ్యాక్సిన్‌ల గురించి ప్రజలకు తెలియ జేయాలని ముఖ్యంగా తల్లులకు ఈ రకమైన వ్యాక్సిన్లు ఇప్పించాలని కోరినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని ఉపకేంద్ర పరిధిలో ఆరోగ్య కార్యకర్తలు వ్యాక్సినేషన్ కార్యక్రమానికి ముందు పిల్లల వివరాలను దగ్గర ఉంచుకోవాలని పిల్లలందరికీ వ్యాక్సినేషన్ కార్యక్రమం సక్రమంగా సరైన సమయంలో అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త సుజాత పాల్గొన్నారు. నవనూరు ఉప కేంద్రంలో ఈరోజు అందించిన వ్యాక్సినేషన్ కార్యక్రమాని కూడా పరిశీలించారు. ముఖ్యంగా జిల్లాలో ఈ క్రింది విధంగా ప్రజలలో ఈ క్రింది వ్యాక్సిన్లు తీసుకున్నచో ఎలాంటి ఉపయోగం ఉంటుందో వాక్సిన్ ను వాటి వివరములను తెలియజేయాలని ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా మాస్ మీడియా అధికారికి బుక్క వెంకటేశ్వర్ కు ఆదేశించారు. జిల్లాలో తెలిపిన వాక్సిన్లు వాటి ద్వారా వ్యాధి నిరోధక శక్తి వ్యాధులు రాకుండా చర్యలు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.



# ముఖ్యమంత్రిపై ఎస్పీకి ఫిర్యాదు: ఎమ్మెల్యే

**ఆసిఫాబాద్, జనవరి 21 (ప్రజాజ్యోతి):** ఖమ్మం బహిరంగ సభలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుపై, బిఆర?స్ పార్టీ శ్రేణులపై ప్రస్తుత ముఖ్యమంత్రి చేసిన అత్యంత రెచ్చగొట్టే, అభ్యంతరకర, అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ తీవ్రంగా ఖండిస్తూ, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి, బిఆరస్ పార్టీ నాయకులు కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితిక పంత్‌కి ఫిర్యాదు అందజేసినట్లు ఎమ్మెల్యే, పార్టీ నాయకులు తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా, ద్వేషాన్ని మరియు బెదిరింపులను ప్రోత్స హిస్తున్న ముఖ్యమంత్రిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్, బీఆర?స్ నాయకురాలు మర్సకోల సరస్వతి, టౌన్ ప్రెసిడెంట్ అహ్మద్, సర్పంచ్ లు బుర్స పోచయ్య, చూనార్కర్ సతీష్, ఉప సర్పంచ్ మామిడి లక్ష్మి, చిలువేరు వెంకన్న, పొన్నాల నారాయణ, అహ్మద్, నిస్సార్, గంధం శ్రీనివాస్, దూడల అశోక్, గోపాల్, జావీద్, అన్సార్, సీఎచ్ రవి, సాయి శ్రవణ్, సల్మాన్ ఖాన్, సమాధాన్, శంకర్ సతీష్, తుకారాం, రాకేష్, ధర్మారావు, కిషన్ తదితరులు పాల్గొన్నారు.





# మార్కండేయ స్వామి జయంతి సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ.

**జన్నారం, జనవరి21(ప్రజాజ్యోతి):** శ్రీ భక్త మార్కండేయ జయంతి సందర్భంగా పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బుధవారం రోజు జన్నారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చెట్టుపెల్లి కృష్ణ, ఉపాధ్యక్షులు కందుల రమేష్, ప్రధాన కార్యదర్శి అయ్యోరి శ్రీనివాస్. కమిటీ సభ్యులు చెట్టుపెల్లి రాజమౌళి, పోతు వేణు, రాము, రంజిత్, సత్యం, నారాయణ, ప్రదీప్, శ్రీనివాస్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వనదేవతల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి: జువ్వాజీ అనిల్ గౌడ్



**తిర్యాని, జనవరి 21( ప్రజా జ్యోతి):** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యానీ మండలంలోని కన్నెపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల చిన్నరెడ్డిపల్లి స్టేజ్ వద్ద వెలసిన శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర మహోత్సవాలు ఈ నెల 28 నుండి 31 వరకు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ ఉత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్లను బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాజీ అనిల్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఆవిష్కరించారు. అనంతరం జాతర ప్రాంగణాన్ని పరిశీలించి, నిర్వహణ కమిటీ సభ్యులతో ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతీకలైన వనదేవతల జాతరను భక్తులు ఎంతో పవిత్రంగా భావిస్తారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహణ కమిటీ అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. త్రాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, పారిశుధ్యం మరియు లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు ఈ జాతర అంగరంగ వైభవంగా జరిగి, ఆ తల్లి దీవెనలు ప్రజలందరికీ లభించాలని అన్నారు జాతరకు వచ్చే జనసందోహాన్ని దృష్టిలో ఉంచుకుని పార్కింగ్, క్యూలైన్ల నిర్వహణపై కమిటీ సభ్యులుకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల యువత అధ్యక్షులు పున్నం హరీష్ కుమార్, తిర్యాని సర్పంచ్ మడావి రాజేష్, కన్నెపల్లి సర్పంచ్ తుమ్రం మాన్కు, ఆలయ పూజారి బొమ్మగోని సత్య గౌడ్ శశికళ, కరిగంటి బాపు, వెడ్మ శంకర్, నిర్వాణ కమిటీ అధ్యక్షులు గుండం రారాజ్, ఉపాధ్యక్షులు జంగు, ప్రధాన కార్యదర్శి కూడ్మేత అర్జున్, కోశాధికారి తిరుపతి, గేడం శీను, మంగరాజు, బద్ది మహేంద,ర్ ఏదుల తిరుపతి, రాజ్ కుమార్, సుశాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, జాతర కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు భక్తులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసంలో ముస్లింల ప్రార్థనల కొరకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి



జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జనవరి 20 ,( ప్రజాజ్యోతి ):** మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రంజాన్ మాసంలో చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులు, ముస్లిం మత పెద్దలతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రంజాన్ నెలలో మసీదుల దగ్గర నిరంతరం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. మసీదుల దగ్గర ప్రార్థనా సమయాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. మసీదుల పరిసర ప్రాంతాల్లో అవసరమైన చోట రోడ్లకు మరమ్మత్తులు చేయాలని, పార్కింగ్ సమస్యలు ఏర్పడకుండా చూడాలన్నారు. మసీదులలో ఎప్పుడూ త్రాగునీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ప్రార్థనా సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలకు ఏవైనా సమస్యలు ఎదురైతే అధికారులు త్వరితగతిన స్పందించి, వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. మసీదుల పరిసర ప్రాంతాల్లో ఏవైనా సమస్యలు ఉంటే వాటి వివరాలు తెలిపేందుకు క్యూ ఆర్ కోడ్ ఏర్పాటు చేస్తామని, దీని ద్వారా సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. రంజాన్ పండుగనాడు అన్ని ఈద్గాలలో ప్రార్థనలు చేసుకునేందుకు వీలుగా తగు చర్యలు చేపట్టాలన్నారు. ఈద్గాలలో త్రాగునీరు, షామియానాలు, ఇతర ఏర్పాట్లను చేయాలన్నారు. పిచ్చి మొక్కలు, పొదలు తొలగించి, ఈద్గా పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అన్ని మతాల పండుగలను సహోదర భావంతో జరుపుకోవాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, మైనారిటీ అధికారి మోహన్ సింగ్, ఆర్డీవో రత్నకళ్యాణి, ముస్లిం మత పెద్దలు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ పదవిని మైనార్టీలకు కేటాయిస్తే సహించం



**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 21 ప్రజా జ్యోతి:** జిల్లాలోని రెండు మున్సిపాలిటీల్లో మున్సిపల్ చైర్మన్ పదవిని మైనార్టీలకు కేటాయిస్తే సహించేది లేదని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్ కుమార్ హెచ్చరించారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీ బీసీ జనరల్ కాగా, కాగజ్‌నగర్ మున్సిపాలిటీ బీసీ మహిళకు రిజర్వేషన్ ఉన్నందున బీసీ వర్గాలకు చెందిన ఏ కులానికి మున్సిపల్ చైర్మన్ పదవి ఇచ్చినా తమ పూర్తి మద్దతు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అయితే మైనార్టీలకు మున్సిపల్ చైర్మన్ పదవి కేటాయించే ప్రయత్నాలు జరిగితే రాజకీయ పార్టీలకు బీసీ వర్గాలు తగిన బుద్ధి చెబుతాయని హెచ్చరించారు. మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిని రాజకీయ పార్టీలు ముందుగానే ప్రకటించి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యువ నాయకులు జంజిరాల శ్రీనివాస్, కోడం అజయ్, జంజిరాల సతీష్, ఆవిడపు తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ కమిషనర్ బదిలీ

**మంచిర్యాలరూరల్ జనవరి21(ప్రజాజ్యోతి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కే.సంపత్ కుమార్ బదిలీ అయ్యారు.ఈ మేరకు ఉన్నతాధికారులు బుధవారం ఉత్తర్వులు విడుదల చేశారు. ఆయన స్థానంలో వేములవాడ మున్సిపాలిటీ కమిషనర్ గా విధులు నిర్వర్తిస్తున్న జీ.అన్వేష్ ను మంచిర్యాల కార్పొరేషన్ కమిషనర్ గా నియమించారు.త్వరలోనే ఆయన బాధ్యతలు చేపట్టానున్నట్టు తెలుస్తుంది.




# గ్రామాభివృద్ధే లక్ష్యంగా బంబారాలో తొలి గ్రామ సభ

**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 21 ప్రజా జ్యోతి:** వాంకిడి మండలంలోని బంబారా గ్రామ పంచాయతీలో తొలి గ్రామ సభను గౌరవ సర్పంచ్ బెండరే కృష్ణ అధ్యక్షతన గ్రామస్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ గ్రామ సభలో గ్రామంలో నెలకొన్న సీసీ రోడ్లు, సైడ్ డ్రెయిన్లు, తాగునీటి సమస్యలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బెండరే కృష్ణాజీ, ఉప సర్పంచ్ జాడే సంతోష్?తో పాటు వార్డు సభ్యులు తీర్మానం చేసి, త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఇప్పటివరకు నూతన పాలక కమిటీ తాగునీటి సమస్య, వీధి దీపాల సమస్య, సైడ్ డ్రెయిన్లు, పూడిక తీయుట వంటి పలు సమస్యలను పరిష్కరించినందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.





# కల్తీని అంత మొశీందించడమే అంతిమ లక్ష్యం

నూతన మార్కెట్ కమిటీ వ్యూహం

**కొమురం భీం జిల్లా ప్రతినిధి జనవరి 21 ప్రజా జ్యోతి:** ప్రతిరోజు అనునిత్యం కల్తీతో కొట్టుమిట్టాడుతున్న జనానికి ఉరుటను కలిగించే విధంగా కొమరం భీం జిల్లా కేంద్రంలో నూతన మార్కెట్ కమిటీ సరికొత్త వ్యూహంతో ప్రజాసేవే ప్రథమ లక్ష్యంగా పెళ్లెందుకు ప్రయత్నించడం పట్ల జిల్లాలో కల్తీని అంతమందించడమే ప్రథమ లక్ష్యంగా ముందుకెళ్లే ప్రయత్నం ఎంతో సంతోషంగా ఉందటున్న స్థానిక ప్రజలు

# 40 కోట్ల రూపాయల నిధులతో మంచిర్యాల రైల్వే స్టేషన్ ఆధునీకరణ

**మంచిర్యాల, 21, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల రైల్వే స్టేషన్ లో 40 కోట్ల రూపాయల నిధులతో మంచిర్యాల రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు ,టూ టౌన్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి తెలిపారు . ఆధు అమృత్ భారత్ పథకంలో భాగంగా 30 కోట్ల రూపాయల కేంద్ర ప్రభుత్వ నిధులతో జరుగుతున్న మంచిర్యాల రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులను బుధవారం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి , స్థానిక బీజేపీ నాయకులతో కలసి వెళ్లి పరిశీలించి జరుగుతున్న పనులను సంబంధిత అధికారులను , కాంట్రాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు . అత్యాధునిక హంగులతో ఎయిర్ పోర్ట్ లో ఉన్న సౌకర్యాలు రైల్వే ప్రయాణికులకు అందించి మెరుగైన సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ వ్యాప్తంగా ఉన్న రైల్వే స్టేషన్ల ఆధునీకరిస్తున్నారని రఘునాథ్ అన్నారు. దాదాపు మంచిర్యాల రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు 80 శాతం పూర్తయ్యాయని, వెయిటింగ్ రూమ్, రెస్ట్ రూమ్, ఎస్కలేటర్ నిర్మాణం, టూ- త్రీ- ఫోర్ వీలర్ పార్కింగ్, ఇన్ అండ్ అవుట్ రోడ్, ప్లాట్ ఫామ్ పనులు దాదాపు పూర్తయ్యాయని, త్వరలో టూ టౌన్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. వచ్చే 2-3 నెలల్లో మంచిర్యాల రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు పూర్తి అయ్యి అత్యాధునిక సౌకర్యాలతో అందుబాటులోకి రానుందని తెలిపారు. త్వరలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారు మంచిర్యాల రైల్వే స్టేషన్ పనుల పర్యవేక్షణకు రానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజుల ముఖేష్ గౌడ్, పెద్దపల్లి పురుషోత్తం, గోలి రాము, మున్నరాజ సిసోడియా, ఆకుల అశోక్ వర్ధన్, మోటపలుకుల తిరుపతి, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, ఎనగందుల కృష్ణ మూర్తి, పట్టి వెంకట కృష్ణ, అమిరిశెట్టి రాజ్ కుమార్, రంగా శ్రీశైలం, కుర్రే చక్రవర్తి, వైద్య శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ కండువాల మార్పు ప్రజాస్వామ్యానికి ముప్పు

**మంచిర్యాలరూరల్ జనవరి21(ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లాలో అధికార పగ్గాలు చేపట్టడానికి బడా బడా నాయకులు పార్టీ అధికారంలో పాలన సాగిస్తుంటే ఆపార్టీలో పదవులు వారి స్వలాభం చూసుకొని అన్ని వ్యవహారాలు చక్కదిద్దుకొని సంతోషంగా జీవితం గడిపేస్తారు.ప్రతిపక్షంలో ఉన్న పార్టీ ఎన్నికల్లో అధికార పగ్గాలు చేపట్టిన క్షణమే ఆపార్టీలోకి జంప్ అయ్యి పార్టీ కండువా కప్పుకుంటారు.మరి కొంతమంది నాయకులు ఎన్నికలకు ముందు లెక్కలు బేరిజు వేసుకొని పార్టీ మారిన నాయకులు అనేకం.ప్రస్తుతం చెన్నూర్ ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి వివేక్ శాసనసభ ఎన్నికల ముందు బీజేపీపార్టీ మారి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకొని ఎన్నికల్లో గెలుపొందారు.గడ్డం వినోద్ 2018 ఎన్నికల్లో బిఎస్పి పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి చవిచూశారు.2 సంవత్సరాల క్రితం జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి విజయం సాధించారు.బిఆర?స్ పార్టీ తరపున 2014 లో చెన్నూర్ శాసనసభ స్థానానికి నల్లాల ఓదెలు పోటీ చేసి గెలుపొందారు.2018 లో జరిగిన ఎన్నికల్లో బిఆర?స్ పార్టీ ఓదెలుకు షాక్ ఇచ్చింది.పార్టీ అభ్యర్థిగా బాల్క సుమన్ ను బరిలో దించింది.మంచిర్యాల జిల్లాగా మారడంతో జిల్లా పరిషత్ చైర్పర్సన్గా ఓదెలు సతీమణి భాగ్యలక్ష్మికి పార్టీ అవకాశం కల్పించింది.శాసనసభ ఎన్నికల కు ముందు రాజకీయ సమీకరణాలు బేరిజు వేసుకున్న నల్లాల దంపతులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.2014 లో రాష్ట్ర ఏర్పాటు తదనంతరం జరిగిన ఆదిలాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర?స్ పార్టీ తరపున ఏకగ్రీవంగా ఎన్నికైన పురాణం సతీష్ జిల్లాలో ఎదురులేని నాయకుడిగా చక్రం తిప్పారు.ఆయన సైతం బిఆర?స్ పార్టీ మారి కాంగ్రెస్ పార్టీలో చేరడం గమనార్హం.రెండు రోజుల క్రితం జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్ పర్సన్ మూల రాజిరెడ్డి అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని అందులో ఇమడలేక రాజీనామా చేసి మళ్ళీ బిఆర?స్ పార్టీలో చేరుతారని సమాచారం.బడాబడా నాయకులే పార్టీలు మారుతుంటే మేము మారితే తప్పేంటి అని వారి దిగువ శ్రేణి నాయకులు వారి బాటలోనే కండువాలు మార్చే ఆనవాయితీ కొనసాగించారు. పార్టీ జెండా మారిన నాయకులకు టిక్కెట్లు ఇవ్వడం,అధికార లాలసతో సిద్ధాంతాలను తాకట్టు పెట్టడం నేటి రాజకీయాల్లో సాధారణ దృశ్యంగా మారింది.అవకాశాల కోసం పార్టీలు మారుతూ గోడమీద పిల్లుల్లా ఒక పార్టీ నుంచి మరో పార్టీకి దూకే నాయకులు ఎందరో ఉన్నారు.ఇది వారికి ఇప్పుడు సర్వసాధారణమైన అలవాటుగా మారింది.అసెంబ్లీ ఎన్నికల ముందు బీఆర్?ఎస్?కు చెందిన పలువురు బడా నాయకులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.ఇందులో పేరు మోసిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్, వైస్?చైర్పర్సన్ కూడా ఉన్నారు.అంతేకాకుండా బీఆర్?ఎస్ పార్టీలో తనకు సరైన గుర్తింపు దక్కలేదని,ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టినా పదవులు లభించలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ మరో నాయకుడు అసెంబ్లీ ఎన్నికల ముందు వేలాది మంది కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం అప్పటి మున్సిపాలిటీలో పలువురు కౌన్సిలర్లు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు.రాజకీయ చదరంగంలో పరిణామాల కారణంగా అప్పటి మున్సిపల్ చైర్పర్సన్ గద్దె దిగాల్సి వచ్చింది.కాంగ్రెస్ పార్టీ తన పంతాన్ని నెగ్గించుకొని,తమ పార్టీలోకి గెలిచినా కౌన్సిలర్కి కీలక పదవులు కట్టబెట్టింది. ఇదే దృశ్యం నస్పూర్ మున్సిపాలిటీలో కూడా పునరావృతమైంది.జరగబోయే కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికల్లో టికెట్ ఆశిస్తున్న నాయకుల కు పలు పార్టీ టికెట్లు విస్మరిస్తే వారు పార్టీలు మారడానికి సిద్ధంగా ఉన్నట్టు సమాచారం.ఇది పూర్తిగా రాజకీయ నాయకుల దోభూచులాటకు నిదర్శనం.అధికారం కోసం సిద్ధాంతాలు, నిబద్ధతలను పక్కన పెట్టి కండువాలు మార్చే నాయకులు సమాజంలో ఉన్నంతకాలం ప్రజాస్వామ్యం బలహీనపడుతూనే ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు.

# సమ్మక్క సారలమ్మకు నిలువెత్తు బంగారం సమర్పించిన నల్లాల ఓదెలు

**మంచిర్యాల ప్రతినిధి జనవరి 21 ప్రజా జ్యోతి :** మందమర్రి: ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా, చల్లగా ఉండాలనీ, ప్రాంతానికి శాంతిసమృద్ధులు కలగాలనీ ఆకాంక్షిస్తూ చెన్నూరు మాజీ శాసనసభ్యులు, మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు సమ్మక్క సారలమ్మకు నిలువెత్తు బంగారాన్ని సమర్పించారు. బుధవారం మందమర్రి మార్కెట్లో నిర్వహించిన ఈ ప్రత్యేక మొక్కు కార్యక్రమం అపూర్వ భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి వచ్చిన నల్లాల ఓదెలు, ప్రజల ఆశీస్సులుదైవ కృపతో మరింత ప్రజాసేవ చేయాలన్న సంకల్పంతో అమ్మవారికి మొక్కు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా ఆయన బంధువులు, సన్నిహితులు, స్నేహితులతో పాటు అన్ని వర్గాల ప్రజలు అతి భారీ సంఖ్యలో పాల్గొని సమ్మక్క సారలమ్మ దర్శనం చేసుకున్నారు. మందమర్రి మార్కెట్ ప్రాంతం భక్తుల నినాదాలు, పూజా కార్యక్రమాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. మహిళలు, యువకులు, వృద్ధులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారి మొక్కుల్లో పాల్గొనడం విశేషంగా నిలిచింది. రాజకీయాలకు అతీతంగా ప్రజలంతా ఒకే వేదికపై కలిసి అమ్మవారి ఆశీస్సులు కోరడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక గుర్తింపునిచ్చింది. ఈ సందర్భంగా నల్లాల ఓదెలు మాట్లాడుతూ, సమ్మక్క సారలమ్మ కృపతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, మందమర్రి పట్టణంతో పాటు చెన్నూరు నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.





# ఇంటర్ కంపెనీ కల్చరల్ మీట్?లో సింగరేణి ఉద్యోగుల ప్రతిభ

**జైపూర్ జనవరి 21:(ప్రజా జ్యోతి):** కోల్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో 15, 16, 17 తేదీలలో నిర్వహించిన ఇంటర్ కంపెనీ కల్చరల్ మీట్--2025--26 పోటీలు అనుబంధ సంస్థ వెస్టర్న్ కోల్ ఫీల్డ్స్ లిమిటెడ్ మహారాష్ట్ర రాష్ట్రం నాగపూర్?లో ఘనంగా జరిగాయి. ఈ పోటీలలో జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్టిపిపి) నుంచి ఎంపికైన ఉద్యోగులు తమ కళా ప్రతిభతో సింగరేణి సంస్థకు జాతీయ స్థాయిలో గౌరవం తీసుకువచ్చారు. కర్ణాటక సంగీత విభాగంలో సీనియర్ అసిస్టెంట్ బి. శ్రీనిధి బంగారు పతకాన్ని సాధించగా, వేణుగానం విభాగంలో ఫోర్మెన్ (ఎలక్ట్రికల్) బి. రవీంద్ర కుమార స్వామి కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు.ఈ సందర్భంగా ఎస్టిపిపి ఈడి సిహెచ్. చిరంజీవి, జీఎం ఎం. నరసింహ రావు, జీఎం (పీసీఎస్) (ఓ,ఎం) ఎం. మదన్ మోహన్ విజేతలను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ మేరకు ఈడి చిరంజీవి మాట్లాడుతూ, శ్రీనిధి, రవీంద్ర కుమార స్వామి ప్రదర్శనలు భారతీయ లలిత కళల వైభవాన్ని ప్రతిబింబించాయని ప్రశంసించారు. పని ఒత్తిడిలోనూ తమ అభిరుచులను కొనసాగిస్తూ విజయాలు సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. లలిత కళలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో సీఎంఓఏఐ అధ్యక్షుడు పంతులా, ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ సత్యనారాయణ, 1,800 మెగావాట్ల ప్లాంట్ కోఆర్డినేటర్ ఎం.వి. వేణుగోపాల్, డీజీఎంలు శివప్రసాద్, కిరణ్ బాబు, స్వామిరాజు, ఎస్?వో వెంకటయ్య, ఎస్?ఈ బి. రాము, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సింగరేణి బొగ్గు బ్లాక్ ల కుంభకోణంపై కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు నాయకులు సిట్ విచారణ పేరుతో డ్రామా

**c రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు**

**మంచిర్యాల, 21, జనవరి ( ప్రజా జ్యోతి ):** సింగరేణి బొగ్గు బ్లాక్ ల కుంభకోణం కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు నాయకులు సిట్ విచారణ పేరుతో డ్రామాలాడుతున్నాయని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ఆరోపించారు . బీజేపీ మంచిర్యాల జిల్లా పార్టీ కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు . ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నాయకులు ఆడుతున్న డ్రామాలపై ఘాటుగా స్పందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక బిఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిన అవినీతినీ బయట పెడతానని చెప్పి నేటికి రెండు సంవత్సరాలు పూర్తయినా కూడా ఒక్క బిఆర్ఎస్ పార్టీ అవినీతిపరున్ని అరెస్టు చేయకపోవడం వెనక రెండు పార్టీల చీకటి ఒప్పందం ఉందని ఎద్దేవ చేశారు. సింగరేణి బొగ్గు బ్లాక్ ల కుంభకోణంపై తక్షణమే సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి సింగరేణి సంస్థ ఒక ఏటీఎంగా మార్చిందని ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, కాంగ్రెస్ పాలనలో జరిగిన దోపిడీలపై ప్రజలు గమనిస్తున్నారని సరైన సమయంలో రెండు పార్టీలకు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పురుషోత్తం, గాజుల ముఖేష్ గౌడ్, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, ఎనగందుల కృష్ణ మూర్తి, తుల ఆంజనేయులు, పట్టి వెంకట కృష్ణ, తోట మల్లికార్జున్, అమిరిశెట్టి రాజ్ కుమార్, రంగ శ్రీశైలం, మధుసూదన్ రావు, రాకేష్ రెన్వ పాల్గొన్నారు.



## లక్ష్మీ నగర్ లో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మార్కండేయ జయంతి ఉత్సవాలు

**మంచిర్యాల, 21, జనవరి ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 51 వ వార్డు లక్ష్మీ నగర్ కాలనీలో శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పద్మశాలీయుల ఋషి, సంస్కృతి, పద్మశాలీయుల కుల దైవమైన శ్రీ భక్త మార్కండేయుని జయంతిని భుధవారం ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమాని కన్నా ముందు శ్రీ భక్త మార్కండేయ చిత్రపటానికి పలువురు పద్మశాలి సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు సంఘం నాయకులు మాట్లాడుతూ. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 51 వార్డు లక్ష్మీ నగర్ లో శ్రీ భక్త మార్కండేయ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడం చాలా హర్షించదగ్గ విషయమని, అదేవిధంగా పద్మశాలీలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాలలో ముందు అంచులో ఉండాలని ఇలా జరగాలంటే రాజకీయాంగా మన పద్మశాలీయూలు రాణించాలని, రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలలో అవకాశం ఉన్న వార్డులలో లక్షపేట, మంచిర్యాల, చెన్నూరు, కేతనపల్లి, బెల్లంపల్లిలో మున్సిపాలిటీ ఎన్నికలలో పోటీ చేసి గెలుపొంది, మన సత్తా చాటాలని ఈ సందర్భంగా కోరారు. పద్మశాలీయుల గెలుపుకు ఇతర మన మిత్రులైన ఎస్సీ, ఎస్టీలు గాని బీసీలను కూడా కలుపుకొని ఎన్నికల్లో పోటీ చేసి వాళ్ల సహకారంతో గెలుపుకు బాటలు వేసుకోవాలని, అదేవిధంగా మన మంచిర్యాల జిల్లాలో గ్రామస్థాయి నుంఛి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో కూడా రాజకీయాలకు అతీతంగా మన పద్మశాలీలు ఏకం కావలసిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు. కొందరు నాయకులు రాష్ట్ర అదేవిధంగా అఖిలభారత పద్మశాలి సంఘాల పేరుతో మన కులస్తులను వారి రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటున్నారనే విషయాన్ని మన కులస్తులు గమనించాలని ఈ సందర్భంగా కోరారు. పద్మశాలి సంఘం నాయకులని చెప్పుకునే కొందరు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో కలిసి ఏ ఎండకు ఆ గొడుగు పట్టే



నాయకులను గుర్తించి వారి స్వార్థ ప్రయోజనాలకు కులస్తులు బలి కావద్దని, ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, నైజాం ప్రభుత్వానికి రజాకార్ల దాష్టికానికి వ్యతిరేకంగా గెరిల్లా పోరాటం చేసిన గొప్ప నాయకుడు, తెలంగాణ తొలి దశ మలిదశ ఉద్యమంలో కూడా విరోచితంగా పోరాటం చేసి , తెలంగాణ రాష్ట్రం కోసం తన చేనేత జౌళి శాఖ మంత్రి పదవిని కూడా త్యాగం చేసిన త్యాగధనుడు కొండ లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో మన హక్కుల కోసం సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయాలన్నారు . మూడు తరాల ఉద్యమ నాయకుడు , కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహాన్ని మంచిర్యాల జిల్లా కేంద్రంలో నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, స్థానిక ప్రజాప్రతినిధులను ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య , ఉపాధ్యక్షులు బుర్ల జ్ఞాని, కార్యదర్శి అడిచర్ల రాజేశం, నాయకులు చిప్ప రామస్వామి, ఎం సత్యనారాయణ, కొండ శంకరయ్య, వెంకటేశ్వర్ , దేవులపల్లి రామస్వామి, కే ముని మరియు మహిళలు కూడా పాల్గొన్నారు. శ్రీ మార్కండేయ జయంతి సందర్భంగా పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ సందర్భంగా జై పద్మశాలి జై జై మార్కండేయ ,పద్మశాలి ఐక్యత వర్ధిల్లాలి మనమెంతో మనకంత రాజకీయ వాటా కోసం సామాజిక న్యాయం కోసం పోరాడుదామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేసి నినాదాలు కూడా చేశారు .ఈ సందర్భంగా అందరికీ శ్రీ భక్త మార్కండేయ జయంతి శు భాకాంక్షలు తెలిపారు.

## ప్రజా పాలన పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన అన్నదమ్ములకు తెలంగాణ ప్రజల సొమ్మును దోచి పెట్టేందుకు కంకణం కట్టుకున్నారు

**మంచిర్యాల, 21, జనవరి ( ప్రజా జ్యోతి ):** ప్రజా పాలన పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన అన్నదమ్ములకు, బావబామ్మర్దులకు తెలంగాణ ప్రజల సొమ్మును దోచి పెట్టేందుకు కంకణం కట్టుకున్నారని మంచిర్యామాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ఆరోపించారు .సింగరేణి సంస్థ పరిధిలోని నైని బొగ్గు బ్లాక్ కాంట్రాక్ట్ అవకతవకలపై బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం శ్రీరాంపూర్ జిఎం ఆఫీస్ ముందు భారీ ధర్నా ను నిర్వహించారు .ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, నాయకులు మాట్లడారు . తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బావమరిది సృజన్ రెడ్డి కి అక్రమ బొగ్గు గనుల టెండర్ల కేటాయింపును నిరసిస్తూ మంచిర్యాల నియోజకవర్గంలోని శ్రీరాంపూర్ జిఎం ఆఫీస్ ముందు సింగరేణి కార్మికులతో,టి బి జి కే ఎస్ నాయకులతో కలిసి ధర్నా కార్యక్రమం నిర్వహించమన్నారు. తద్వారా మన డివిజన్లోని శ్రీరాంపూర్ ఓసి టు ఎక్స్టెన్షన్ ప్రాజెక్ట్ మరియు ఇన్నారం ఓసి ప్రాజెక్ట్ ఓబి తీయటంలో ఇదే పద్ధతిని అవలంబించారని , తద్వారా ఈ పద్ధతిలో కాంగ్రెస్ ప్రభుత్వంలో వేల కోట్లు దోచుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , తన బావమరిదికి టెండర్లు అప్పగించడం జరిగిందన్నారు. అంతేకాకుండా గతంలో ఓసీలలో ఓబి కాంట్రాక్టర్లకు సింగరేణి సంస్థ నే ఇండియన్ ఆయిల్ ద్వారా డీజిల్ ని సప్లై చేసేది తద్వారా సింగరేణి సంస్థకు భారీ మొత్తంలో లాభాలు అర్జించేదని, దీనిని కూడా ఈ ప్రభుత్వం



కాంట్రాక్టర్లకే అప్ప చెప్పడం వలన సింగరేణి సంస్థకు వచ్చే లాభాలను అక్రమార్గాన దోచుకుంటున్నారని విమర్శించారు . అలాగే సింగరేణి నిధులతో ఫుట్ బాల్ క్రీడలు జరిపిన ముఖ్యమంత్రి ,సింగరేణి ఆవిర్భవ దినోత్సవం మాత్రం ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించారు.సింగరేణి సంస్థకు, సింగరేణి కార్మికులకు శ్రీరామరక్ష బిఆర్ఎస్ ప్రభుత్వం , తెలంగాణ బొగ్గు గాని కార్మిక సంఘం మాత్రమే అన్నరు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు బండి రమేష్ ,నస్పూర్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అక్కురి సుబ్బన్న , టి.బి.జి.కే ఎస్ శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు బండి రమేష్ , కేంద్ర సంయుక్త కార్యదర్శి పానుగంటి సత్తయ్య, కేంద్ర ఆర్గనైజ్ సెక్రెటరీ అన్వేష్ రెడ్డి, కేంద్ర కమిటీ నాయకులు ఎండి లాల, గడ్డం వెంకట్ రెడ్డి, శ్రీరాంపూర్ ఏరియా కార్యదర్శి గడ్డం మైపాల్ రెడ్డి, గొర్ల సంతోష్, ఉత్తేజి రెడ్డి,తొంగల రమేష్,ఫిట్ సెక్రటరీలు గడ్డం మల్లయ్య, జైపాల్ రెడ్డి, కురుమ వికాస్, సురేందర్ రెడ్డి, చిప్ప రమేష్, రాజిరెడ్డి, తిరుపతి రావు, సముద్రాల అన్వేష్, మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు,బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరూ పాల్గొన్నారు

## నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై రాజశేఖర్

**జైపూర్: జనవరి 21 (ప్రజాజ్యోతి):** జైపూర్ మండల పోలీస్ స్టేషన్‌లో నూతనంగా ఎస్సైగా రాజశేఖర్ బాధ్యతలు చేపట్టారు. రామగుండం నుంచి బదిలీపై వచ్చిన ఆయన బుధవారం అధికారికంగా విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తానని, ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు



తీసుకుంటానని తెలిపారు. నేర నియంత్రణతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తామని అన్నారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపారు.

## భక్త మార్కండేయ జయంతి వేడుకల్లో పాల్గొన్న శ్రీరాంపూర్ జీఎం మునిగంటి శ్రీనివాస్-ఉమారాణి దంపతులు



**మంచిర్యాల, 21, జనవరి ( ప్రజా జ్యోతి ):** మార్కండేయ జయంతి ఉత్సవాలను మంచిర్యాల జిల్లా నస్పూర్ పద్మశాలి సంఘం, శ్రీ లక్ష్మి గణపతి శివ మార్కండేయ మహదుర్గ దేవాలయ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం భక్త మార్కండేయ జయంతి వేడుకలు ఘనంగా జరిపారు . ఉదయం మార్కండేయ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన అనంతరం పతాక ఆవిష్కరణ చేశారు. ఆలయ ప్రధాన పూజారి రాంబట్ల ఆనంద్ శర్మ, అర్చకులు సాత్విక్, ఆకాష్ నేతృత్వంలో శాస్త్రోక్తంగా రుద్ర హోమంను నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ వేడుకల్లో శ్రీరాంపూర్ జీఎం మునిగంటి శ్రీనివాస్-ఉమారాణి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం, ఆలయ కమిటీ అధ్యక్షులు చిలగాని బొడ్డయ్య, సిరిపురం రామన్న, మహిళా అధ్యక్షురాలు చిప్ప సులోచన, గౌరవ అధ్యక్షులు మాటేటి వెంకన్న, కొండా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కుందారపు రమేష్, తౌటం మల్లేష్, మహిళా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల సరోజన, కోశాధికారి చిప్ప రాజబాబు, సబ్బని భాస్కర్, ఉపాధ్యక్షులు కటకం లక్ష్మణ్, ఆడేటి రాజన్న, కుందారపు రాములు, క్యాతం రాజేష్, ఆడేటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## మరో సారి ఉద్యమిస్తున్న ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్



**మంచిర్యాల, 21, జనవరి ( ప్రజా జ్యోతి ):** ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ సమావేశం 2026 జనవరి 18 న వర్చువల్ గా జరిగింది. సమావేశంలో రూపొందించిన ఎజెండా ప్రకారం పెన్షన్ పెంపు కోసం ఉద్యమాన్ని తిరిగి ప్రారంభించడం, సవరించిన పెన్షన్ చెల్లింపు ఉత్తర్వుల జారీ సిపిఆర్ఎంఎస్- ఈ / సిపిఆర్ఎంఎస్-(ఎన్ఇ )ల ప్రయోజనాలు కష్టాల పై వర్చువల్ సమావేశంకు ఆర్.బి మధు అధ్యక్షత వహించగా, ఏఐఏసీఈ ఉపాధ్యక్షుడు ఎస్ ఎన్ సింగ్ సహా అధ్యక్షత వహించారు. దాదాపు 100 మంది సభ్యులుసభ్యులు హాజరైనారు. 2025, సెప్టెంబర్,15 న కోల్కతాలోని సిఐఎల్ కార్యాలయం ముందు జరిగిన చివరి ధర్నా నిరసన తర్వాత తాము ఓపికగా వేచి ఉన్నామని ఏఐఏసియు ఉపాధ్యక్షుడు ఈ సమావేశంలో అన్నారు. కానీ ఇప్పుడు పునరావృతం చేయవలసిన సమయం ఆసన్నమైందని మనం మన ఉద్యమాన్ని తిరిగి ప్రారంభించాలని ఆయన పిలుపునిచ్చారు. ఏఐఏసిఈ/ ఏఐసిపిపిఏ ప్రిన్సిపల్ జనరల్ సెక్రెటరీ మరియు కన్వీనర్ పీకే సింగ్ రాథోడ్ మాట్లాడుతూ, పెన్షన్స్ సవరణ సవరించిన పిపిఓల జారీ, ఆసుపత్రుల ఎంప్యానెల్ మెంట్ గురించి తీసుకున్న చర్యలను వివరించారు. న్యూఢిల్లీ వారణాసి,ధన్ బాద్ లో విజయవంతమైన నిరసన తర్వాత చివరకు 15, సెప్టెంబర్,2025 నాడు కోల్కతాలో జరిగిన నిరసన తర్వాత బొగ్గు మంత్రుల శాఖ 1948 బొగ్గు గనుల భవిష్య నిధి చట్టాన్ని సవరించే ముసాయిదా బిల్లును ప్రచురించిందని తెలిపారు. ఈ బిల్లు కింద సృష్టించబడిన ప్రస్తుత బొగ్గు గనుల పెన్షన్ పథకాన్ని మెరుగుపరచడానికి కోల్ పెన్షనర్స్ కోల్ ఎగ్జిక్యూటివ్స్, సంఘాల తరపున అనేక సూచనలను చేయడం జరిగింది అన్నారు. పెన్షన్ మన హక్కు అని ,పదవి విరమణ చేసిన వారికి తగిన పెన్షన్లను అందించడానికి వివేకంతో పెట్టుబడి పెట్టాలని ఆయన ఈ సందర్భంగా నొక్కి చెప్పారు. సిఎంపిఎఫ్ఓ తన బాధ్యతలో పూర్తిగా విఫలమైందని పెన్షన్లను పెంచలేక పోతే కార్పస్ ను పెన్షనర్లకు తిరిగి ఇవ్వాలని తాము డిమాండ్ చేసినట్లు తెలిపారు. గత వర్షాకాల సమావేశాల్లో దీనికి సంబంధించిన ముసాయిదా బిల్లును ప్రవేశపెట్టాలని భావించామని కాని దీనిని వర్షాకాల సమావేశాల్లో చివరకు శీతాకాల సమావేశంలో బిల్లును ప్రవేశ పెట్టలేదని అన్నారు. .కోల్ ఇండియా లిమిటెడ్ ఈ సమస్యను పరిష్కరించటానికి సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా ఏఐఏసీఈ అధ్యక్షుడు ఆర్ బి మాతూర్ తెలిపారు. కోల్ ఇండియా లిమిటెడ్ యజమాన్యంతో సమావేశం కావాలని సూచించారు. కోల్ ఇండియా లిమిటెడ్ లో ప్రస్తుత మరియు మాజీ ఉద్యోగుల సంక్షేమం కంటే లాభం ద్వారా దృష్టి సారిస్తుందనిఆయన విమర్శించారు. కాంట్రాక్టు మైనింగ్ పద్ధతిని మనం వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ వర్చువల్ సమావేశానికి సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్( ఎస్ సి ఎల్) నుంచి మాజీ విశ్రాంత ఉద్యోగి సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమసంఘం ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ పాల్గొని సింగరేణిలో సవరించిన పెన్షన్ పేమెంట్ ఆర్డర్లను జారీ చేస్తున్నట్లు,బొగ్గు విశ్రాంత ఉద్యోగుల పెన్షన్ ఫండ్ పరిస్థితిని మెరుగుపరచడానికి కంపెనీ లాభాలలో కనీసం ఐదు శాతం పెన్షన్ ఫండ్ కు బదిలీ చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దండంరాజు రాంచందర్ రావు కూడ పాల్గొన్నారు.

## గత 70 సంవత్సరాలు నుంచి వెళ్లి ఇబ్బందులు పడుతున్నారు

**జిల్లాలో విద్య వైద్యం రోడ్డు సౌకర్యాల పై దృష్టి సారించాలి**

**ప్రజా సంఘాల ఆధ్వర్యంలో, జిల్లా కలెక్టర్ కే హరితకి వినతి**

**ప్రజా సంఘాలు డివైఎఫ్ఐ,కేవీపీఎస్, టీఎజీఎస్**

**ఆసిఫాబాద్, జనవరి 21 (ప్రజాజ్యోతి):** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాకి నూతనంగా వచ్చిన జిల్లా కలెక్టర్ కే హరితకి ప్రజాసంఘాల నాయకులు డివైఎఫ్ఐ,కేవీపీఎస్,టీఎజీఎస్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి, అనంతరం జిల్లాలో ఉన్న సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ.. జిల్లాలో విద్యా, వైద్యం, రోడ్డు సౌకర్యాలు లేక జిల్లాలో ఉన్న విద్యార్థులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉన్నంత విద్య చదువుకోవాలంటే కళాశాలలో ఇతర జిల్లాలకు వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి ఉంది, డిగ్రీ ,పీజీ, సాంకేతిక కళాశాలలు ఏర్పాటు చేయాలని అదేవిధంగా జిల్లా కేంద్రంలో బీసీ పోస్ట్ మెట్రిక్ కళాశాల పూర్తి అయింది దానిని ప్రారంభించాలని డైట్ కళాశాల పూర్తి అయినప్పటికీ సరే సౌకర్యాలు లేవు చెత్తాచెదారాలకు కళాశాల ఉంది, దానిని పరిశుభ్రం చేసి డైట్ అడ్మిషన్లు ప్రారంభించాలని, ఎస్సీ ప్రీ మెట్రిక్ హాస్టల్లో లో అదనపు గదులు నిర్మించాలని జిల్లాలో ఎస్సీ బీసీ హాస్టల్లకు సొంతభవనాలు లేవు దానితోపాటు గురుకులాలకు కూడా సొంత భవనాలు లేక అద్దె భవనాలల్లో కొనసాగుతున్నాయి వాటికి ప్రభుత్వ స్థలం కేటాయించి భవనాలు పూర్తి చేయాలని అదేవిధంగా జిల్లాలో రెగ్యులర్ విద్యాశాఖ అధికారి లేక విద్యాశాఖలో తనిఖీలు లేవు అదేవిధంగా ఫ్రీడమ్ మైదానం లేక క్రీడాకారులు చాలా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉంది, జనకాపూర్ లో గల క్రీడామైదానాన్ని కి సౌకర్యాలు కల్పించాలి,వీటితోపాటు జిల్లా కేంద్రంలో పేరుకు మాత్రమే పెద్ద ఆసుపత్రి ఉంది పరికరాలు ఉన్నప్పటికీ టెక్నీషియన్స్ డాక్టర్ లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. పెద్ద సమస్య వస్తే ఇతర జిల్లాలకు రిఫర్ చేస్తున్నారు. ఆసుపత్రి పై దృష్టి సారించాలని అదేవిధంగా జిల్లాలో ఆసిఫాబాద్ మండలంలోని గుండి, అప్ప పెల్లి , తుంపెల్లి వాగులకు వంతెనలు లేవు వాంకిడి మండలం కనర్ గం వాగు కి వంతెన లేదు కెరమెరి మండలం అనార్పల్లి వాగుకు వంతెన లేదు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు వాంకిడి మండలం కిరిడి గ్రామానికి రోడ్డు సౌకర్యం లేక గత 70 సంవత్సరాలు నుంచి వెళ్లి ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యలపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గెడం టీకానంద్ గొడిసెల కార్తీక్ తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు కొరింగ మాల శ్రీ, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దుర్గం నిఖిల్ పాల్గొన్నారు.



## మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కే.సంపత్ కుమార్ బదిలీ

**ఎన్నికలు జరుగబోతున్న తరుణంలో బదిలీ పై రాజకీయ కోణం**



**మంచిర్యాల, 21, జనవరి ( ప్రజా జ్యోతి ):** తెలంగాణలో మున్సిపల్ ,మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు జరుగబోతున్న తరణం లో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కే.సంపత్ కుమార్ బదిలీ కావడం చర్చ కు దారి తీసింది .ఏమైనా రాజకీయ కోణాలు ఉన్నాయా అని పరిశీలకులు ప్రజలు భావిస్తున్నారు . మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కే.సంపత్ కుమార్ బదిలి చేస్తూ ఈ మేరకు ఉన్నతాధికారులు బుధవారం ఉత్తర్వులు విడుదల చేశారు. ఆయన స్థానంలో వేములవాడ మున్సిపాలిటీ కమిషనర్ గా విధులు నిర్వర్తిస్తున్న జీ.అన్వేష్ ను మంచిర్యాల కార్పొరేషన్ కమిషనర్ గా నియమించారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కే.సంపత్ కుమార్ గతేడాది 4, జూలై ,2025 నుంచి ఈ పదవిలో కొనసాగుతున్నారు . కమిషనర్ కే.సంపత్ కుమార్ కు ముందు మున్సిపల్ కార్పొరేషన్ గా , కార్పొరేషన్ ఏర్పాటు అయిన తర్వాత మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా తౌటం శివాజీ 29, జనవరి ,2025 నుంచి 3, జూలై ,2025 వరకు పూర్తీ స్తాయి కమిషనర్ గా కొనసాగారు . రాజకీయ కారణాలతో లేక ఇష్టం లేకనో తౌటం శివాజీ బదిలీ అయ్యారు . కేవలం ఆరు నెలల పాటు మాత్రమె విధుల్లో కొనసాగారు . దాంతో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఇంచార్జి కమిషనర్ గా కే.సంపత్ కుమార్ ను నియమించారు . ఇక పస్తుతం బదిలీ అయిన కమిషనర్ కే.సంపత్ కుమార్ పదవీ కాలం కూడా కేవలం నెలలే కావటం సిత్రంగా ఉన్నది .కొత్తగా ఏర్పాటు అయిన ఈ మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో ఈ కమిషనర్ ల గోల ఏమిటో అని ఇతర పార్టీల నాయకులతో పాటు ప్రజలు చర్చించు కుంటున్నారు . ప్రస్తుతం నూతనంగా ఇక్కడికి రాబోతున్న వేములవాడ మున్సిపాలిటీ కమిషనర్ జీ.అన్వేష్ ను కొంతకాలమైన కొనసాగిస్తారా ..? లేక మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల వరకేనా అనేది రాబోయే కలం లో తెలుస్తుంది మరి .

## రాష్ట్ర రోడ్ రవాణా సంస్థలో ,రైల్వే ప్రయాణం లో రాయితీలను పునః రుద్ధించాలి



**మంచిర్యాల, 21, జనవరి ( ప్రజా జ్యోతి ):** రాష్ట్ర రోడ్ రవాణా సంస్థలో ,రైల్వే ప్రయాణం లో రాయితీలను పునః రుద్ధించాలని డెమొక్రటిక్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ డిమాండ్ చేశారు . డెమొక్రటిక్ సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి డైరీ ని బుధవారం పోచారం సర్కిల్ లోని కాచవాని సింగారంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తోట రంగయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డెమొక్రటిక్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో వయోధికుల సమస్యలను అధికారుల దృష్టి కి తీసుకొనివెళ్లేందుకు నూతనంగా ఈ అసోసియేషన్ ఏర్పడిందని,రాష్ట్ర రోడ్ రవాణా సంస్థలో ప్రయాణిస్తున్న వయోధికులకు టికెట్ పై 50 శాతం,రాయితీ,రైల్వే ప్రయాణం లో రాయితీ పునః రుద్ధించాలని,గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వయోవృద్ధులకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వి.ఇన్నా రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.ముత్యాల గౌడ్,మేడ్చల్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి టి.కృష్ణ మూర్తి ఘాట్ కేసర్ మండల అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్ ఇతర అసోసియేషన్ సభ్యులు,వి.రాములు,విద్యా సాగర్,సి.ఎచ్. రాములు, పాల్గొన్నారు. చివరగా డైరీ ప్రచురణ కు ముఖ్య పాత్ర వహించిన ముత్యాల గౌడ్, కృష్ణ మూర్తి కి అసోసియేషన్ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# ఒక నిర్లక్ష్యపు చర్య జీవితాంతం బాధ మిగిలిస్తుంది

- ప్రమాదాల నివారణకు అందరం కలిసి పనిచేద్దాం
- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**మంచిర్యాల, 21, జనవరి ( ప్రజా జ్యోతి ):** ఒక నిర్లక్ష్యపు చర్య జీవితాంతం బాధను మిగిలిస్తుందని కాబట్టి ప్రమాదాల నివారణకు అందరం కలిసి పనిచేద్దామని రామగుండము పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం పిలుపు నిచ్చారు . రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు సురక్షితమైన ప్రయాణ వాతావరణాన్ని ఏర్పాటు చేయడానికి ప్రజలందరూ కలిసి పనిచేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “అరైవ్‌అలైవ్” కార్యక్రమంలో భాగంగా బుధవారం మంచిర్యాల డీసీపీ కార్యాలయంలో, మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ అధ్యక్షతన మీడియా అవుట్‌రీచ్ దే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా చేతుల మీదుగా అరైవ్‌అలైవ్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, వాహనదారులు ఇంటి నుంచి బయలుదేరి సురక్షితంగా గమ్యాన్ని చేరి తిరిగి క్షేమంగా ఇంటికి చేరుకోవాలనే ప్రధాన లక్ష్యంతోనే ఈ అరైవ్‌అలైవ్ కార్యక్రమాన్ని చేపట్టామని, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల పాటించడం వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాకుండా సమాజానికి సంబంధించిన అంశమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తే గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చన్నారు. హెల్మెట్ ప్రాముఖ్యత అందరికీ తెలిసినప్పటికీ, దాన్ని ధరించకపోవడమే అనేక ప్రమాదాలకు ప్రధాన కారణమవుతోందని, రోడ్డు ప్రమాదాల వల్ల కొందరు ప్రాణాలు కోల్పోతుంటే, మరికొందరు శాశ్వత అంగవైకల్యంతో జీవితాంతం బాధపడాల్సి వస్తోందన్నారు.



ఎక్కువగా ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనల వల్లే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ, ప్రమాదాల నివారణలో భాగస్వాములు కావాలని సూచించారు. మానవ తప్పిదాలే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమని, పట్టణాలు, గ్రామాల్లో రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రమాదం జరిగిన ప్రదేశాలను కమిటీ సభ్యులు పరిశీలించి, ప్రమాదానికి గల కారణాలను విశ్లేషించి, ఆ ప్రాంతంలో మళ్లీ ప్రమాదాలు జరగకుండా అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రమాదాల రహిత కమిషనరేట్‌గా తీర్చిదిద్దేందుకు మూడు విధానాలను అమలు చేస్తున్నామని తెలిపారు. 1. ఇంజినీరింగ్, 2. ఎడ్యుకేషన్ (అవగాహన), 3. ఎన్ఫోర్స్‌మెంట్ (కఠిన అమలు) అని వివరించారు. సమాజంలోని మారు మూల ప్రాంతాల వరకు సమాచారాన్ని చేరవేసే శక్తి మీడియాకు ఉన్నందున, పోలీస్ శాఖతో సమన్వయంతో మీడియా రోడ్డు భద్రత సందేశాలను ప్రతి ఇంటికి చేరవేయడంలో కీలక పాత్ర పోషించాలని సీపీ కోరారు. అందరం కలిసి“ అరైవ్‌అలైవ్” లక్ష్యంగా ప్రమాదాల నివారణ,సురక్షిత ప్రయాణం, క్షేమంగా గమ్యం చేరే వాతావరణాన్ని ఏర్పాటు చేద్దామని పిలుపునిచ్చారు. అధికారులు కలిసి అరైవ్‌అలైవ్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, సీఐలు ప్రమోద్ రావు, అశోక్, శ్రీలత,నరేష్ కుమార్,ఎస్సైలు పాల్గొన్నారు.

# ఝూరీ లో గ్రామస్థాయి ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం

**జనవరి 21, సిర్పూర్(టి)నియోజ జకవర్గ స్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం ఝూరీ గ్రామంలో సిఐఎల్ ఆధ్వర్యంలో గ్రామస్థాయి ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ రూప ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎల్డిఎం ఉత్పల్ కుమార్ ధాం హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బ్యాంక్ అకౌంట్ కలిగి ఉండాలని, ఖాతాకు కేవైసీ చేసుకోవాలని, నామినీ లను పెట్టాలని తెలిపారు. సంపాదించే డబ్బును వృధా ఖర్చు చేసుకోకుండా పొదుపు చేసుకొని ఆర్థికంగా ఎదగాలని అన్నారు. సామాజిక భద్రత పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, జీవనజ్యోతి బీమా యోజన, సుకన్య సమృద్ధి యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాలను వినియోగించుకోవాలని తెలిపారు. బీమా చేసుకోవడం ద్వారా కుటుంబాలకు ధీమా ఉంటుందని అన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటుతో యువతకు స్వయం ఉపాధి పొందవచ్చు అన్నారు. బరంపూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ శ్రావణ్ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల మోసాలు రోజురోజుకు పెరుగుతున్నాయని ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని, తెలియని వ్యక్తుల ఫోన్లకు మెసేజ్ లకు స్పందించవద్దని, బ్యాంకు ఖాతా, ఆధార్ వివరాలు ఓటీపీ లు ఎవరికి చెప్పవద్దని తెలిపారు. మొబైల్ కి వచ్చే లింకులు ఓపెన్ చేయవద్దని సూచించారు ఒకవేళ మీరు మోసపోయారని ఎలాంటి అనుమానం వచ్చినా సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కు సంప్రదించాలని లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. సిఐఎల్ కౌన్సిలర్ కమలాకర్ గేమ్ ఆక్టివిటీతో పొదుపుపై అవగాహన కల్పించారు. డిజిటల్ బ్యాంకింగ్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. డిజిటల్ బ్యాంకింగ్ ద్వారా లావాదేవీలు సులభతరం అవుతాయని తెలిపారు. అన్క్లైమ్డ్ డిపాజిట్ కు సంబంధించి డిపాజిటర్లు మరణిస్తే వారి కుటుంబ సభ్యులు బ్యాంకును సంప్రదించి నిబంధనల ప్రకారం వచ్చే లబ్ధి పొందాలని తెలిపారు. ఉట్నూరులోని ఎస్బిఐ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత వసతి, భోజన సౌకర్యంతో శిక్షణ ఇస్తున్నారని, అర్హులు, ఆసక్తి గలవారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి రమేష్, ఐకెపి సిసి మోహన్, ఫీల్డ్ అసిస్టెంట్ జ్యోతిరామ్, వివోఏ రమేష్, వార్డు సభ్యులు భుజంగరావు, మాధవ్ నవీన్, సిఐఎల్ సిబ్బంది భూమన్న, సత్యనారాయణ, గ్రామస్తులు షామా బేగం, స్వరూప, ఆశమ్మ, దేవ్ రావు, వామన్, పంచపూల తదితరులు పాల్గొన్నారు.





# గుడ్ టచ్, బ్యాడ్ టచ్, వ్యక్తిగత పరిశుభ్రతపై సూచన

**భద్రత, పోలీస్ రక్షణ, పలు అంశాల అవగాహన**

**ఆసిఫాబాద్, జనవరి 21 (ప్రజాజ్యోతి):** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితిక పంత్ ఆదేశాల మేరకు ఆసిఫాబాద్ లోని ప్రోగ్రెస్ పాఠశాలలో విద్యార్థులకు ఆసిఫాబాద్ షీ టీమ్ సభ్యులు భద్రత, పోలీస్ రక్షణ, పలు అంశాల గురించి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. షీ టీం సభ్యులు చిన్న పిల్లలకి గుడ్ టచ్, బ్యాడ్ టచ్, వ్యక్తిగత పరిశుభ్రత, అనుమానిత వ్యక్తుల నుండి తినుబండారాలు తీసుకోవద్దని, సోషల్ మీడియా ప్రభావం, మొబైల్ నిరంతర ఉపయోగం ద్వారా పిల్లల్లో కలిగే దుష్ప్రభావాలు గురించి సూచించారు, వివరించారు. చిన్న పిల్లలు, విద్యార్థుల రక్షణ కు పోలీసులు కృషి చేస్తారని వివరించారు. ఏవైనా ఇబ్బందులు ఎదురైతే ఆసిఫాబాద్ షీ టీం నెంబర్ 8712670564 నెంబర్ కి సమాచారం అందించాలని తెలిపారు. పాఠశాల హెడ్ మాస్టర్ బషీర్, షీ టీం సిబ్బంది స్వప్న, దినేష్,తదితరులు పాల్గొన్నారు.

# సమాచార వ్యాప్తిలో పత్రికలదే ముఖ్యపాత్ర

**మంచిర్యాల, 21, జనవరి ( ప్రజా జ్యోతి ):**సమాచార వ్యాప్తిలో పత్రికలదే ముఖ్యపాత్ర అని టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి , ఇతర టీఎన్జీవో జిల్లా కార్య కార్యవర్గ సభ్యు లు కొనియాడారు . మంచిర్యాల పట్టణం లోని లక్ష్మి టాకీస్ చౌరస్తా సమీపంలో గల మంచిర్యాల జిల్లా టీఎన్జీవో కార్యాలయం లో బుధవారం “ ప్రజాజ్యోతి” దిన పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి తో పాటు మంచిర్యాల జిల్లా కార్య కార్యవర్గ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తొలినాళ్ళలో పత్రికల మధ్య సత్సంబంధాలుండేవని, వివాదాలూ ఉండేవని, ఒక పత్రిక గురించి మరొక పత్రికలో పరిచయ వ్యాసాలు, సమీక్షలూ ఉండేవని, ఇలాంటి సమీక్షలు, పరిచయాల ద్వారానే గతంలో ఆ పత్రికంటూ ఒకటి ఉండేదని వెలుగు లోకి వచ్చిన సందర్భాలూ ఉన్నాయన్నారు. కొత్తగా వచ్చిన గ్రంథాలనూ, పత్రికలనూ పరిచయం చేసేందుకు వివిధ పత్రికల్లో ప్రత్యేకంగా శీర్షికలుండేవని ఇపుడు అవి లేక పోవడం దురదుష్టకరమని అన్నారు తమ లాంటి ఉద్యోగులకు ఈ పత్రికలే వారధిగా ఉన్నాయని, తమకు రావలసిన ప్రమోషన్లు, ఇంక్రిమెంట్ లు, పదవి విరమణ తర్వాత వచ్చే ప్రభుత్వం నుంచి రావలసిన పి.ఎఫ్, గ్రాట్యుటీ ఇతర బకాయిలు రావడానికి దోహద పడుతున్నాయని, తమసమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళి పరిష్కారం అయ్యేల సహాయ, సహకారాలను అందజేయడం పట్ల తమ కృతజ్ఞతలు ,ధన్యవాదాలు అని తెలిపారు. తమతో పాటు ప్రజల సమస్యలను కూడా వెలికి తీసి ముందు ఉంటున్నాయని అన్నారు. “ ప్రజాజ్యోతి” దిన్ పత్రిక “ కూడా ప్రతి అక్షరం – ప్రజల కోసం” అంటూ “ సమాజానికి, ప్రజలకు ,ఉద్యోగస్తులకు ఉపయోగపడుతూ ముందుకు వెలుతున్నదుకు నూతన సంవత్సరం సందర్భంగా విలేఖరులకు పత్రిక యాజమాన్యానికి శుభా కాంక్షలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాంకుమార్ తిరుపతి, టౌన్ అధ్యక్షులు నాగుల గోపాల్ లు పాల్గొన్నారు



# విప్లవ రచయితల సంఘం [విరసం] 30 వ మహాసభలను విజయవంతం చేయాలి

**మంచిర్యాల, 21, జనవరి ( ప్రజా జ్యోతి ):** ఈనెల 24, 25 తేదీల్లో హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే విప్లవ రచయితల సంఘం (విరసం) 30వ రాష్ట్ర మహా సభలను విజయవంతం చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య, కోరారు. మంచిర్యాల జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ వద్ద ప్రజా సంఘాల నాయకులతో కలిసి మహాసభల కరపత్రాన్ని బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విరసం బాలసాని రాజయ్య మాట్లాడు తు, మూడు దశాబ్దాలుగా విప్లవోద్యమ దశలన్నింట్లో విరసం చురుగ్గా పని చేస్తోందన్నారు. నక్సల్బరీ, శ్రీకాకుళం రైతాంగ పోరాటాలు వసంత మేఘగర్జన వెలుగులో పుట్టిన విరసం భావజాల సాంస్కృతిక రంగాల్లో వర్గ పోరాట రాజకీయాలను కొనసాగిస్తోందన్నారు. సమాజంలో నెలకొన్న సామాజిక అసమానతలు, కులం, మత పీడనలకు వ్యతిరేకంగా వివిధ కళారూపాలు, కథలు,కవిత్వం, నవలలు, సాహిత్యం ద్వారా దీర్ఘకాల ప్రజాపంథా, వర్గ పోరాట ఆవశ్యకతను ప్రజలకు తెలియ జేస్తున్నదని అన్నారు .సాంస్కృతిక, భావజాల దాడులు ప్రజలను మభ్యపెట్టడం కులం, మత ప్రతిపాధికనా విభజించడం., ఆర్థిక వ్యూహాలు ప్రజలకు డబ్బులిచ్చి ఉద్యమ నిర్మాణాలకు వ్యతిరేకంగా నిర్మాణాలను అభివృద్ధి చేయడం, రాజకీయ కుట్రలు దళారీ నాయకత్వాన్ని తీసుకురావడం, ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలు మేధావులపై నిర్బంధం, నిరసనకారులపై దాడులు వంటి చర్యలతో ప్రభుత్వం ప్రజలపై యుద్ధం చేస్తున్నదని



ఆరోపించారు. ఈ సందర్భంలో విరసం తన 30 వ మహాసభలను నిర్వహిస్తున్నదని ప్రముఖ తమిళ రచయిత్రి సుకీర్త రాణి, కేరళ మార్క్సిస్ట్ నాయకులు అజిత్, ప్రొఫెసర్ కాశీం (ఓ.యు ) ప్రొఫెసర్ సరోజ్ గిరి (ఢిల్లీ యూనివర్సిటీ) నర్ల రవి, ప్రొఫెసర్ హరగోపాల్, కళ్యాణ్ రావు, సీమా ఆజాద్, పాణి వక్తలుగా పాల్గొంటున్నా ఈ మహాసభలకు పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు,కవులు, కళాకారులు, మహిళా, విద్యార్థి, యువత అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా గాయకులు ఆడెపు సమ్మన్న ప్రజా ఫ్రంట్ జైపా ల్ సింగ్,రాజన్న. విరసం నాయకులు బాలసని రాజన్న రాజన్న సింగరేణి ఉద్యోగుల సంఘం దేవి సత్యం మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు ఆడెపు సమ్మయ్య ప్రజా కళాకారుడు జయపాల్ సింగ్ తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా నాయకులు పెరిక రామస్వామి సత్యనారాయణ హెచ్ ఎం ఎస్ నాయకులు. దేవరాజ్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పర్యటన విజయవంతం చేయాలి: అజ్మీర శ్యామ్ పిలుపు



**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 21 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ నియోజకవర్గంలో రానున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారి పర్యటనను విజయవంతం చేయగలరని ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీర శ్యామ్ నాయక్ పిలుపునిచ్చారు. ఈ మేరకు కెరమెరి మండల కేంద్రంలో పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించి, అనంతరం మోడీ ఆశ్రమ పాఠశాలను సందర్శించి మంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. డిప్యూటీ సీఎంకు ఘన స్వాగత కార్యక్రమం ే ఉదయం 10:00 గంటలకు జైనూరు మండలం జంగాం గ్రామ సమీపంలో జరగనుంది. అనంతరం జంగాం గ్రామంలో ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం, లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ జరుగుతుంది. మధ్యాహ్నం 12:00 గంటలకు బూసిమెట్ట క్యాంపు వద్ద పలు అభివృద్ధి పథకాల మంజూరును డిప్యూటీ సీఎం ప్రకటించి, ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 1:00 గంటలకు కెరమెరి మండలం మోడీ గ్రామాన్ని సందర్శించి, అనంతరం ఆసిఫాబాద్‌లో పలు అభివృద్ధి పథకాలను ప్రారంభిస్తారని అజ్మీర శ్యామ్ తెలిపారు. ఖఈ కార్యక్రమాలను ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో విజయవంతం చేయగలరని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లాలో శాంతి యుతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా చర్యలు

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, 21, జనవరి ( ప్రజా జ్యోతి ):** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు-2026 శాంతియుతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా 163 బిఎన్ఎస్ఎస్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిన తర్వాత ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్, పోలింగ్, లెక్కింపు వంటి కీలక కార్యక్రమాల సమయంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చట్ట ప్రకారం పోలింగ్ ముగిసే సమయానికి నిర్ణయించిన 48 గంటల వ్యవధిలో నిబంధనలను ఉల్లంఘించే కార్యక్రమాలు, బహిరంగ సమావేశాలు నిషేధించడం జరిగిందని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి బహిరంగ సభ, ఊరేగింపు, ప్రసంగాలు, ప్రసార, ప్రచార సాధనాల ద్వారా ప్రచారం, ఓటర్లను ప్రభావితం చేసే కార్యక్రమాలను నిర్వహించడం నిషిద్ధమని, పోలింగ్ కేంద్రాల వద్ద ఆయుధాలు కలిగి ఉండడం, ప్రచార వాహనాలు, ప్రచారం చేయడం, 5 కంటే ఎక్కువమంది కలిసి ఉండడం, ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయడం నిషేధించడం జరిగిందని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై భారత్ నాగరిక్ సురక్ష సంహిత చట్టంతో పాటు ఎన్నికల సంఘం నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



# భట్టి విక్రమార్క పర్యటన విజయవంతం చేయాలి: సుగుణక్క



**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 21 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ జిల్లా జైనూరు మండలం జంగాం, బూసిమెట్ట గ్రామాల్లో ఈ నెల 22న గురువారం నిర్వహించనున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సభా ప్రాంగణం, వేదిక ఏర్పాట్లు, ప్రజలకు కల్పించాల్సిన సౌకర్యాలు, భద్రతా చర్యలపై నాయకులతో సమీక్ష నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని, పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యేలా కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని ఆమె సూచించారు. ఈ పర్యటన ద్వారా ప్రజా సమస్యలను నేరుగా ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లే అవకాశం లభిస్తుందని పేర్కొంటూ, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిం చేందుకు పార్టీ శ్రేణులు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జంగాం సర్పంచ్ పెందోర్ అనుసయఅర్జున్, ఉప సర్పంచ్ సయ్యద్ సజాద్, ఆత్మ చైర్మన్ రాథోడ్ రమేష్, చిల్లె లక్ష్మన్, జాదవ్ రవి, బూసిమెట్ట సర్పంచ్ ఆత్రం సింధునగేష్, కొమురం కట్టి, పుండాలిక్, కేజ్జు రావ్, సుదం, సుధాకర్, శ్యామ్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలన

**ఆసిఫాబాద్, జనవరి 21 (ప్రజాజ్యోతి):** ఆసిఫాబాద్ నియోజక వర్గంలో గురువారం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను ఆసిఫాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీర.శ్యామ్ నాయక్,సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ,ఎస్సై మధుకర్ తో కలిసి పరిశీలించడం జరిగింది. వారితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటన

**పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జిల్లా ఎస్పీ నితిక పంత్**

**ఆసిఫాబాద్, జనవరి 21 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర డిప్యూటీ సీఎం శ్రీ భట్టి విక్రమార్కగురువారం జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ నితిక పంత్ కెరమెరి మరియు జైనూర్ మండల పరిధిలో పర్యటించారు.ఈ సందర్భంగా పోలీస్ బందోబస్తుకు సంబంధించిన ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి, అక్కడి పోలీస్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.మంత్రి పర్యటనను సజావుగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, రోప్ పార్టీ, ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు నిర్వహణ తదితర అంశాలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎలాంటి అసౌకర్యం కలగకుండా, శాంతిభద్రతలు కట్టుదిట్టంగా నిర్వహించాలని ఎస్పీ సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వెంట ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్, వాంకిడి సీఐ సత్యనారాయణ, జైనూర్ సీఐ రమేష్, కేరమేరి ఎస్.ఐ మధుకర్, జైనూర్ ఎస్.ఐ రవి, పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



# నందిగుడాలో సమ్మక్కసారక్క జాతర ఏర్పాట్లకు పకడ్బందీ చర్యలు



కాగజ్‌నగర్ రూరల్: జనవరి 21 (ప్రజా జ్యోతి): మున్సిపల్ పంప్ హౌస్ నందిగుడా పరిధిలో జరుగుతున్న సమ్మక్కసారక్క జాతర ఏర్పాట్లను జాతర కమిటీ అధ్యక్షులు తుమ్మ రమేష్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేపట్టామని ఆయన తెలిపారు. జాతరలో భాగంగా బుధవారం గద్దెల వద్దకు భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారి మొక్కులు చెల్లిస్తూ బెల్లం (బంగారం)ను సమర్పించారు. సాంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మ రమేష్ మాట్లాడుతూ, భక్తుల సౌకర్యార్థం తాగునీరు, పరిశుభ్రత, క్యూలైన్ల నిర్వహణ, విద్యుత్ వెలుగులు, భద్రత చర్యలపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, పిల్లలకు ఇబ్బందులు లేకుండా స్వచ్ఛంద సేవకులను నియమించినట్లు చెప్పారు. సమ్మక్కసారక్క జాతర గిరిజనుల ఆరాధ్య దైవమని, తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలను కాపాడుతూ జాతరను శాంతియుతంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ కార్యదర్శి పోలోజు శ్రీనివాస్, పిరిసంగుల శ్రీనివాస్, తిరుమల్ రెడ్డి, కోట శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇదేంటి సార్లు..మురుగునీరుని పెంచుతున్నారు

ఆసిఫాబాద్, జనవరి 21 (ప్రజాజ్యోతి):బంబారాలో మురుగునీరుని పెంచుతున్నారా అనేది అనుమానాలు వ్యక్తమవుతున్నాయనే సంకోసాలు సదరా మవుతున్నాయి! గ్రామాభివృద్ధిని ఎవరైనా అడ్డుకుంటున్నారా..అంటే అది లేదని భావించవచ్చు ఎందుకంటే గ్రామాభివృద్ధి గ్రామపంచాయతీ అభివృద్ధి చెందాలని ప్రతి జీవి కోరుకునే మనుషులే ఉంటారు. అభివృద్ధిని,గ్రామపంచాయతీని పాడు చెయ్యాలని, అభివృద్ధిని అడ్డుకోవాలని ఎవరైనా ఉన్నారంటే.. అది కచ్చితంగా ఓట్లు వేసిన ప్రజలే కర్మ అనేదే అతిశయోక్తి. వాంకిడి మండలంలోని బంబారా గ్రామ పంచాయతీలో మురుగు డ్రైనేజీ కాలువలు క్రూరమైన స్థితిలో కొట్టుకుంటూన్నాయని గ్రామస్తులు తెలిపారు. రోజులుగా, నెలలుగా నీరు సరిగా పారకపోవడంతో నీళ్లు మురిగి దుర్వాసనలు వ్యాపిస్తున్నాయని కాలనీ వాసులు వాపోతు న్నారు. వర్షాకాలంలో మురుగు కాల్వలు నిండిపోయి ఇళ్లల్లోకి రావడం, దోమలు,ఈగలు పెరగడం వంటి ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజులుగా మురుగు కాల్వలు శుభ్రం చేయకపోవడం ప్రధాన సమస్యగా మారిందని ఆందోళన చెందుతున్నారు.గత సర్పంచ్,నూతన సర్పంచ్ సైతం ఈ సమస్యను పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపించారు. డ్రైనేజీ వ్యవస్థ భ్రష్టు పట్టిన పారిశుద్ధ్యం లోపించిన అధికారులు కనికరం చూపడం లేదని కాలనీ వాసులు, గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.డ్రైనేజీల్లో చెత్తాచెదారం కూరుకుపోయి ఉందన్నారు. దుర్వాసనలు వస్తున్నాయని కన్నీటి పర్యంతం అయ్యారు. ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో మురుగు డ్రైనేజి కాలువలు శుభ్రం చేయడంతో గ్రామపంచాయతీ అధికారులు విఫలమవుతున్నారని విమర్శించారు. పంచాయతీ సిబ్బంది,అధికారుల నిర్లక్ష్యం వంటివి ఏమైనా కారణాలు ఉన్నాయా వంటివి తెలియాల్సి ఉంది. స్థానికులు తీవ్రఇబ్బంది పడుతూ,వ్యాధులు పట్టే ప్రమాదం ఉందని మొర పెట్టుకున్న ఫలితం శూన్యం అని చెబుతున్నారు.ఇంతిముందు, గ్రామపంచాయతీలో అపరిశుభ్రత వాతావరణంతో సగం సిగ్గుతో బతకాల్సిన పరిస్థితులు అలుముకున్నాయని భావించారు. చుట్టూ పరిశుభ్రత పాటించాల్సిన సంబంధిత అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం సహాయపడతాయని కనీసం కాలనీ వాసులు వేడుకుంటున్నారు.డ్రైనేజీల్లో అనేక మురుగు,నీరు కలరు మారి మురికిగా అత్యంత ప్రమాదకరమైన క్రూరంగా చెత్త పేరుకుపోయిందన్నారు. కాలువల్లో మురుగు నీరు నిలిచి దోమలు పెరిగాయన్నారు. సమస్య తిష్ట వేయ్యడంతో కాలువల్లో మురుగు రోజురోజుకు పేరుకుపోతుందని పేర్కొన్నారు. పంచాయతీ సిబ్బంది లేకపోవడం లేదా నిర్లక్ష్య ధోరణి ఏదైనా ఉందా అనేది తెలియాల్సి ఉంది.చెత్త,మురుగును తొలగింపులో ఎవరి హస్తం ఉందనేది అంతులేని రహస్యమే అంటున్నారు అక్కడి ప్రజలు. లేదా గ్రామస్తులు, కాలనీ వాసులు ఏదైనా చెయ్యరాని తప్పులు చేశారా!ఒప్పు చేశారా ఎందుకీ ఈ ధోరణి అని కలత చెందు తున్నారు. సమస్య రోజురోజుకు పెరిగి మరింత తీవ్రతరం చేస్తుందని తెలిపారు. ఇంకెన్ని రోజులు, నెలలుగా దుర్వాసనలు, జ్వరాలు, ఇతర వ్యాధులకు దారితీస్తాయని గ్రామస్తులు, స్థానికులు ఆ గ్రామానికి వెళ్లే చుట్టపు చూపు వారు సైతం ప్రశ్నిస్తున్నారు.పౌరులు బాధ్యులుగా గ్రామాల్లో పంచాయతీ సర్పంచ్, కార్మికులు చెత్త సేకరణ, డ్రైనేజీ నిర్వహణకు బాధ్యత వహించాల్సిన అవసరం ఎంతైనా లేకపోలేదని గమనార్హం. పౌరుల బాధ్యతలుఇంటి వ్యర్థాలను వేరుచేసి సరైన చోట డ్రాప్ చేయడం.అవగాహన కార్యక్రమాల్లో పాల్గొని సహకరించడం ప్రధానంగా పౌరులు ముందుకు రావాలని సమస్య సైతం సిగ్గు పడుతుందనేది భవన మనసులో వేదలాడుతుంది.సమస్యకు పరిష్కార మూలం చూపాలని గ్రామ ప్రజలు,కాలనీ వాసులు స్థానికులు చర్యలు తీసుకోవాలి కోరుతున్నారు.





# గ్రామాల్లో నిరక్షరాసులైన వయోజనులు ప్రతి ఒక్కరు చదువు నేర్చుకునేలా ప్రోత్సహించాలి

మంచిర్యాల, 21, జనవరి ( ప్రజా జ్యోతి ): గ్రామాల్లో నిరక్షరాసులైన వయోజనులు ప్రతి ఒక్కరు చదువు నేర్చుకునేలా ప్రోత్సహించాలని అన్నారు. తమ గ్రామాల్లో అమలవుతున్న అమ్మకు అక్షరమాల కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ విజయవంతం చేయడానికి కృషి చేయాలని జిల్లా వయోజన విద్యాధికారి ఏ .పురుషోత్తం కోరారు. మంచిర్యాల ముల్కల్ల లోని ఐజా కాలేజీలో జరుగుతున్న సర్పంచ్ ల శిక్షణ కార్యక్రమానికి జిల్లా వయోజన విద్యాధికారి ఏ .పురుషోత్తం బుధవారం హాజరై ఉల్లాస్ – అమ్మకు అక్షరమాల కార్యక్రమం పై సర్పంచ్ లకు అవగాహనను కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ గ్రామాలను 100 శాతం అక్షరాస్యత సాధించేలా కృషి చేయాలన్నారు . విద్యాశాఖ సెక్టోరియల్ ఆఫీసర్ సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ, గ్రామాల్లోని విద్యార్థులు అందరినీ ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని, ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని, ప్రతి నెల జరిగే ఉపాధ్యాయ – తల్లిదండ్రుల సమావేశానికి తప్పకుండా తల్లిదండ్రులు హాజరయ్యేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి డి .వెంకటేశ్వర్లు , ఎంపీడీవో మోహన్ , డి ఆర్ పి సుమన్, చెన్నూరు, జైపూర్, భీమారం, హాజీపూర్, మందమర్రి , లక్షెట్టిపేట మండలాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శ

ఆసిఫాబాద్, జనవరి 21 (ప్రజాజ్యోతి): తిర్యాణి మండలంలోని నాయకపుగూడ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ కొదురుపాక పవన్ నానమ్మ కొదురుపాక రామక్క ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు.బుధవారం ఆమె నివాసంలో నిర్వహించిన దశదినకర్మ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జువ్వాజీ అనిల్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామక్క చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి మనోధైర్యాన్ని కల్పించారు. కార్యక్రమంలో గంభీరావుపేట సర్పంచ్ జుమ్మిడి కిష్టయ్య, తిర్యాని సర్పంచ్ మడావి రాజేష్, తలండి సర్పంచ్ నైతం మంగు, కన్నెపల్లి సర్పంచ్ తుమ్మరం మాన్కు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పున్నం హరీష్ కుమార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పడిగల అమర్, నాయకులు బొల్లం శంకర్, బుద్దె విజయ్, బానయ్య, అన్నం వెంకటేష్, దురిశెట్టి సతీష్, భోగె రవి, చుంచు చంద్రమౌళి, ఎలగతి వెంకటేష్, బుద్దె సుధాకర్, మల్యాల అశోక్, పులి కొమురయ్య, రంజిత్ గౌడ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

ఆసిఫాబాద్, జనవరి 21 (ప్రజాజ్యోతి): కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్పేట్ మండలం బొంబాయిగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని ఎర్రగుంట గిరిజన గ్రామంలో సర్పంచి పొట్టే ఉమా మహేష్ ఆధ్వర్యంలో ఎస్సై అనిల్ కుమార్ చేతుల మీదగా క్రీడాకారులకు వాలీబాల్ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంతో పాటు వ్యక్తుల మధ్య పోటీతత్వం పెంచుతాయని క్రీడల వల్ల యువత శారీరకంగా మనకంగా దృఢంగా తయారవుతారని తెలపారు. అలాగే యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ పాగిడే రఘునాథ్ వార్డు మెంబర్ మల్లేష్ సామాజిక కార్యకర్త చప్పిడి ప్రకాశ్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.